చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







30 వరకూ హజ్ దరఖాస్తు గడువు

7



# వర్శిటీలకు ఏకచట్టం!

- యూనివర్శిటీల బలోపేతానికి ప్రభుత్వం కసరత్తు
- ప్రమాణాల పెంపు, పోస్టుల భర్తీకి ప్రణాళిక
- చైర్‌పర్సన్లుగా ఇండస్ట్రియలిస్టులకు ఛాన్స్
- జాతీయస్థాయి విధానం అమలుకు ప్రతిపాదనలు
- పీపీపీ విధానంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు
- నవనగరాల్లో భాగంగా అమరావతిలో స్పోర్ట్స్ విలేజ్
- వర్శిటీల కరికులం మార్పునకు నిపుణులతో కమిటీ
- పారదర్శకతతో వీసీల ఎంపికకు నిర్ణయం
- ఉత్తమ ర్యాంకింగ్‌ల సాధనకు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్
- ఉన్నత విద్యాశాఖపై సమీక్షలో సీఎం దిశానిర్దేశం

2

ఇకపై ఒకే చట్టం పరిధిలోకి అన్ని యూనివర్శిటీలను తెచ్చే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వ అసమర్థ విధానాలు, ఉన్నత విద్యారంగంపై చిన్నచూపు కారణంగా హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టార్ పూర్తిగా గాడి తప్పింది. ఉన్నత విద్యారంగాన్ని తిరిగి పట్టాలెక్కించి, మంచి ఫలితాలు సాధించేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వర్శిటీలను బలోపేతం చేయడానికి పోస్టుల భర్తీ, కరికులం మార్పునకు నిపుణులతో కమిటీ, ఉత్తమ ర్యాంకింగ్‌ల సాధనకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం. బోర్డు ఆఫ్ గవర్నెన్స్‌లో చైర్‌పర్సన్లుగా పారిశ్రామికవేత్తలను నియమించి జాతీయ విధానం అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నాం. పీపీపీ విధానంలో ఏఐ యూనివర్శిటీ ఏర్పాటు, నవనగరాల్లో భాగంగా అమరావతిలో స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు భవిష్యత్‌లో కీలకం కానున్నాయి. విద్యారంగాన్ని విస్తృతం చేయాలన్నదే ఎన్డీయే సర్కారు ఆలోచన. ఆ దిశగా బలమైన అడుగులు వేస్తున్నాం.

–చంద్రబాబు నాయుడు

## ఆర్టీజీతో.. పౌరసేవల విస్తృతి



పందరోజుల్లో ఒక రోడ్‌మ్యాప్ సిద్ధం చేయండి
పాలనలో వేగం పెరిగేలా బాధ్యతలు తీసుకోండి
అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

3

## అన్యమతస్థులెవ్వరైనా డిక్లరేషన్ ఇవ్వాలిగా



జగన్‌కు ఆ బాధ్యత లేదా..?
ముఖ్యమంత్రి చంద్రబాబు సూటి ప్రశ్న
తిరుపతి మహాప్రసాదం కల్తీ వ్యవహారం

3

## ప్రపంచ నాయకుడు ప్రధాని మోదీ



భారత్ స్థానాన్ని బలపరుస్తున్నారు..
రాజనీతిజ్ఞుడితో పనిచేయడం నా అదృష్టం
'ఎక్స్' వేదికగా చంద్రబాబు శుభాకాంక్షలు

3

## సనాతన ధర్మం జోలికి రావొద్దు

- వైసీపీ నేతలకు డిప్యూటీ సీఎం పవన్ హెచ్చరిక
- 1న అలిపిరి మెట్లమార్గం ద్వారా తిరుమలకు..
- 2న స్వామిని దర్శించుకొని ప్రాయశ్చిత్త దీక్ష విరమణ





6

## చేపలకూ.. కక్కుర్తిపడ్డారు!

ప్రభుత్వ సంపదను కొల్లగొట్టిన వైసీపీ నేతలు
జోగి రమేష్ సారథ్యంలోనే లూటీ జరిగింది..
చర్యలు తీసుకోవాలంటూ శీతన్నపల్లివాసి ఫిర్యాదు
మహిళపై అత్యాచారం.. ఫోన్‌లో రికార్డు చేసి బెదిరింపులు
చీటీలు కట్టించుకుని.. రూ.20కోట్లతో పరారీ
ప్రజావేదికకు ఫిర్యాదుల వెల్లువ

## ప్రగతి మంత్రం.. పీపీపీ

- ఆచరణలో విజయవంతమైన విధానమిది
- గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్ స్పష్టం
- విజనరీ లీడరంటూ సీఎం చంద్రబాబుకు ప్రశంస
- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మర్యాదపూర్వక భేటీ
- రోడ్ల అభివృద్ధి, నిర్మాణంపై ఏపీ బృందం ఆరా
- ముగిసిన ఏపీ హైలెవెల్ కమిటీ పర్యటన

4




## క్యాడరే లీడర్..!

4

- కష్టించిన శ్రేణులకు గుర్తింపునిచ్చిన చంద్రబాబు
- నామినేటెడ్ పోస్టుల్లో సామాన్య కార్యకర్తలకు పెద్దపీట
- పార్టీ కేడర్, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అగ్రతాంబూలం
- తొలివిడత పదవులలో సామాజిక సమతూకం
- 20 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించిన కూటమి
- ప్రకటించిన 99 పదవుల్లో యువతకు ప్రాధాన్యం



# ఫ్లడ్ రిలీఫ్ నేడే

**వరద బాధితుల ఖాతాలకు నేరుగా జమ**

**విజయవాడ కలెక్టరేట్‌నుంచే చెల్లింపు**

**నెలాఖరులోగా ఇన్సూరెన్స్ సొమ్ము చెల్లింపు**

**అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి**

అమరావతి (చైతన్య రథం): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పరిహారం విడుదల చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ కలెక్టరేట్‌నుంచి బాధితులకు ఈ పరిహారాన్ని నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేయనున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, బుడమేరు వరదలకు విజయవాలోని పలు ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రంగా నష్టపోవడం తెలిసిందే. మొత్తం 16 జిల్లాల్లో ఆస్తులకు, పంటలకు నష్టం వాటిల్లింది. విజయవాడ మునుపెన్నడూ చూడని వరదలకు అతలాకుతలమైంది. దీంతో 10 రోజులుపాటు విజయవాడ కలెక్టరేట్‌నే సీఎం సచివాలయంగా మార్చుకుని యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అందేలా యంత్రాంగాన్ని చంద్రబాబు నడిపించారు. అంతేవేగంతో ప్రభుత్వం నష్టాల గణనను పూర్తి చేసింది. బాధితులకు నష్టపరిహారం ప్యాకేజీని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఈ ప్యాకేజీ ప్రకారం వరదల్లో నష్టపోయిన బాధితులకు పరిహారాన్ని ముఖ్యమంత్రి బుధవారం విడుదల చేయనున్నారు. అర్హులైన బాధతులందరికీ నేరుగా వారి ఖాతాల్లోనే ప్రభుత్వం పరిహారం డబ్బు జమ చేయనుంది. వరదల్లో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపు కార్యక్రమం కూడా నెలాఖరులోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



## మంగళగిరి క్రికెట్ స్టేడియం అభివృద్ధికి సహకరించండి

**మంత్రి లోకేష్‌ను కోరిన ఎంపీ కేశినేని శివనాథ్**

విజయవాడ (చైతన్య రథం): అమరావతి రాజధాని ప్రాంతంలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించేలా స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని విద్యా శాఖామంత్రి నారా లోకేష్‌ను ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వెస్టన్ బైపాస్ నుంచి స్టేడియంకి వచ్చేందుకు అనుబంధ రోడ్లు, నిడమర్రు రైల్వే లైన్ దగ్గర ఆర్‌వోబి నిర్మాణం, పార్కింగ్‌కి స్థలం ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతోపాటు ఇతర సదుపాయాలు కల్పించాలని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వినతిపత్రంలో మంత్రి నారా లోకేష్‌ను కోరారు. కేశినేని శివనాథ్ అభ్యర్థనలపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు.



# వర్శిటీలకు ఏకచట్టం!

- యూనివర్శిటీల బలోపేతానికి ప్రభుత్వం కసరత్తు
- ప్రమాణాల పెంపు, పోస్టుల భర్తీకి ప్రణాళిక
- ఛైర్‌పర్సన్లుగా ఇండస్ట్రియలిస్టులకు అవకాశం
- జాతీయస్థాయి విధానం అమలుకు ప్రతిపాదనలు
- పీపీపీ విధానంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు
- నవనగరాల్లో భాగంగా అమరావతిలో స్పోర్ట్స్ విలేజ్
- వర్శిటీల కరికులం మార్పునకు నిపుణులతో కమిటీ
- రాజకీయ జోక్యం లేకుండా వీసీల నియామకం
- ఉత్తమ ర్యాంకింగ్‌ల సాధనకు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్
- ఉన్నత విద్యాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): ఇకపై ఒకే చట్టం పరిధిలోకి అన్ని వర్శిటీలను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సచివాలయంలో మంగళవారం ఉన్నతవిద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలు, ఉన్నత విద్యారంగంపై చిన్నచూపు కారణంగా హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టార్ పూర్తిగా గాడి తప్పిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉన్నత విద్యారంగాన్ని తిరిగి పట్టాలెక్కించి, మంచి ఫలితాలు సాధించేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతంపై తక్షణం దృష్టి పెట్టాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ప్రైవేటు, ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతం, అదే సమయంలో జాతీయ, అంతర్జాతీయస్థాయి ప్రైవేటు యూనివర్సిటీలకు ప్రోత్సహించాలని, తద్వారా విద్యారంగంలో అవకాశాలు పెరుగుతాయని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. యూనివర్సిటీల్లో అధ్యాపకులు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడానికి కొత్తగా నోటిఫికేషన్‌లు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 48 ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలు ఉండగా... వీటి పరిధిలో 2061 కాలేజీలు, 19.29 లక్షలమంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అయితే అనేక సమస్యలతో ప్రభుత్వ యూనివర్సిటీల్లో ప్రమాణాలు పడిపోయాయని సీఎం అన్నారు. వీటిని సరిదిద్ది యూనివర్సీటీలు నేషనల్, ఇంటర్ నేషనల్‌స్థాయి ర్యాంకింగ్ సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మారుతున్న కాలానికి, డిమాండ్‌కు అనుగుణంగా కోర్సులు, కరికులం మార్చేందుకు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి... దేశ, విదేశాల్లో స్టడీ చేయాలని సూచించారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచే సిలబస్ మార్పులు చేపట్టాలని సీఎం సూచించారు. యూనివర్సీటీ స్నాతకోత్సవాలు ఘనంగా నిర్వహించాలని... వాటిద్వారా ఒక స్ఫూర్తి విద్యార్థుల్లో తీసుకురావాలన్నారు. గ్రాస్ ఎన్‌రోల్మెంట్ రేషియో 36 శాతం ఉండగా.... 2029నాటికి 60 శాతం పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. స్టూడెంట్స్ సర్టిఫికెట్లు ఆధార్‌తో అనుసంధానించి డిజి లాకర్‌లో నవంబర్‌లోపు చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫారిన్ యూనివర్సిటీల అనుసంధానంతో విద్యార్థులకు జాయింట్ డిగ్రీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు.

ప్రస్తుతం యూనివర్సిటీలకు సంబంధించి 8 చట్టాలు అమల్లో ఉన్నాయని... వీటన్నిటి స్థానంలో ఒకే చట్టం తీసుకురావాలనే ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. అలాగే బోర్డు ఆఫ్ గవర్నెన్స్ ఛైర్‌పర్సన్స్‌గా ప్రముఖ ఇండస్ట్రియలిస్టులను నియమించే విధానం పాటించాలన్నారు. ఐఐఎం, ఐఐటీలకు ఈ విధానం అమల్లో ఉందని... అదే విధానాన్ని మన రాష్ట్రంలో యూనివర్సిటీల్లో అమలుచేయాలని సీఎం సూచించారు. యూనివర్సిటీలలో అధ్యాపకుల ఖాళీల భర్తీకి కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలని సీఎం సూచించారు. అధ్యాపకుల పోస్టుల్లో ఖాళీలు పెట్టుకుని నాణ్యమైన విద్యను అందించలేమని.... ఏళ్ల తరబడివున్న సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పీపీపీ పద్ధతిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయించారు. టాలెంట్ డెవలప్‌మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ప్రమోట్ స్టార్టప్ ఎకో సిస్టం, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, గవర్నెన్స్ అండ్ ఎథిక్స్ వంటి అంశాల ప్రాతిపదికన యూనివర్సిటీ ఏర్పాటు జరగాలన్నారు. రాజధాని నిర్మాణంలో నవనగరాల్లో భాగంగా అమరావతిలో ఏర్పాటు చేయదలచిన స్పోర్ట్స్ విలేజ్ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కేజీ నుండి పీజీ వరకు కరికులం మార్చాల్సి ఉందని... దీని కోసం విద్యారంగ నిపుణులతో కమిటీ వేసి వచ్చే యేడాది నుండే కొత్త కరికులం అమల్లోకి రావాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ముగిసేంత వరకు ప్రవేశాలు, పరీక్షల నిర్వహణవంటి అంశాలకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్ ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి, వాటి ప్రతిష్టను దెబ్బతీసిందని, ఇప్పుడు సమూలంగా మార్పులు తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేసేలా వైస్ ఛాన్సలర్ల ఎంపిక ఉండాలన్నారు. విద్యా ప్రమాణాలతో పాటు ఇతర అంశాలతో వర్శిటీల ర్యాంకింగ్‌కు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి, విద్యార్థులకు వారి ప్రతిభను బట్టి కెరీర్ ప్లాన్ చేసుకునేలా మార్గదర్శకాలు అందించవచ్చున్నారు. సమీక్షలో విద్యా శాఖామంత్రి నారా లోకేష్, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

> ఇకపై ఒకే చట్టం పరిధిలోకి అన్ని యూనివర్శిటీలను తెచ్చే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వ అసమర్థ విధానాలు, ఉన్నత విద్యారంగంపై చిన్నచూపు కారణంగా హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టార్ పూర్తిగా గాడి తప్పింది. ఉన్నత విద్యారంగాన్ని తిరిగి పట్టాలెక్కించి, మంచి ఫలితాలు సాధించేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

# ఆర్టీజీతో.. పౌరసేవల విస్తృతి

- వందరోజుల్లో ఒక రోడ్‌మ్యాప్ సిద్ధం చేయండి
- పాలనలో వేగం పెరిగేలా బాధ్యతలు తీసుకోండి
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- ఆర్టీజీ సెంటర్‌ను సందర్శించిన చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రియల్ టైమ్‌లో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ద్వారా పౌరసేవలు, ప్రభుత్వ కార్యక్రమాలపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లోవున్న సెంటర్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. అనంతరం ఆర్టీజీ సెంటర్లోనే సీఎస్, డీజీపీ సహా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లోవున్న రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సందర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. 2024లో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తరవాత తొలిసారి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీజీ సెంటర్‌ను సందర్శించి, ఆ కేంద్రం పనితీరును సమీక్షించారు. అనంతరం సీఎస్, డీజీపీ సహా ఉన్నతాధికారులతో ఆర్టీజీ కేంద్ర కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమయ్యారు. ఆర్టీజీ ద్వారా పౌరసేవలను సులభతరం చేయడం... పాలనలో వేగం పెంచడంపై అధికారులతో చర్చించారు. భవిష్యత్‌లో ఆర్టీజీ ద్వారా నిర్వర్తించాల్సిన కార్యనిర్వహణపైనా చర్చించారు.

సీఎం మాట్లాడుతూ 'ప్రజలకు సంబంధించిన మాస్టర్ డాటాను ఆర్టీజీ కేంద్రంగా అన్ని శాఖలు ఉపయోగించుకుని సత్వర సేవలు అందించేలా ప్రణాళిక రూపొందించాలి. ఆధార్, వాక్సినేషన్ డాటా, స్కూల్ అడ్మిషన్, రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, మ్యారేజ్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికెట్లవంటి కార్యక్రమాలు ప్రజలకు ఆటోమేటిక్‌గా అందేలా పాలసీలు రూపొందించి అమలు చేయాలి. పారిశుద్ధ్యం, ట్రాఫిక్, ప్రమాదాలు, నేరాలు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పంట కాల్వల నిర్వహణ, అగ్రికల్చర్, వరదలు, భారీ వర్షాలు, విపత్తులు, డిజాస్టర్ మేనేజ్మెంట్‌వంటి అంశాల్లో రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా ఎలా సేవలు సులభతరం చేయవచ్చో ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సీసీ టీవీ కెమేరాలు, డ్రోన్లువంటి వాటి ద్వారా డాటా విశ్లేషణ, ప్రభుత్వ సేవల అందజేత, రియల్‌టైంలో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పౌరసేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.



## ప్రపంచ నాయకుడిగా మోదీ ఎదిగారు: చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): అమెరికా పర్యటన ముగించుకుని భారత్‌కు తిరిగి వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీ సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'విజయవంతంగా అమెరికా పర్యటన ముగించుకొని భారత్‌కు విచ్చేస్తోన్న ప్రధానికి స్వాగతం. ఆయనలాంటి గొప్ప రాజనీతిజ్ఞుడి నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా. ప్రపంచంలో భారత్ స్థానాన్ని బలపరచడంతోపాటు ప్రపంచ నాయకుడిగా ఎదిగారు. దేశాలను, జాతులను ఐక్యం చేయడంలో ప్రధాని కృషి ప్రశంసనీయం. ఐక్యరాజ్య సమితిలో ప్రధాని ప్రసంగం.. రాబోయే రోజుల్లో ప్రపంచవేదికపై భారత్ పోషించబోయే పాత్రకు సాక్ష్యంగా నిలుస్తోంది' అని సీఎం చంద్రబాబు ఆ పోస్టులో వ్యాఖ్యానించారు.













## అన్యమతస్థులెవ్వరైనా.. డిక్లరేషన్ ఇవ్వాలిగా..?

### జగన్.. ఆ బాధ్యత మీకు లేదా?: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వంలో దేవాలయాల్లో జరిగిన ఘటనలపట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించి వైఎస్ జగన్ భక్తుల మనోభావాలను దెబ్బతీశారని సీఎం చంద్రబాబు అన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ దేవుడిని దర్శించుకోవచ్చని.. కానీ ఆయనకు వేంకటేశ్వరస్వామిపై నమ్మకం ఉందా? లేదా? అనేది ముఖ్యమన్నారు. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా? అని నిలదీశారు. ఈమేరకు 'ఎక్స్'లో చంద్రబాబు పోస్ట్ చేశారు. 'నమ్మకం ఉంటే అన్యమతస్థులు సంప్రదాయం ప్రకారం తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలి. అలా డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా? సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లాలి? మీకు అధికారం ఇచ్చింది సంప్రదాయాలకు విరుద్ధంగా పని చేయడానికి కాదు. అది అడిగితే బూతులు తిట్టారు. వైకాపా హయాంలో జరిగిన ఘటనలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రథం కాలిపోతే.. ఏముందీ తేనెటీగలు వచ్చాయి అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఏమవుతుందని వ్యాఖ్యానించారు. ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించి మనోభావాలు దెబ్బతీశారు. అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక ఆయనే చూసుకుంటాడు. అపచారం చేసి ఆ అబద్ధాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## అనంతపురం జిల్లాలో రథం దగ్ధం

### సమగ్ర దర్యాప్తునకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): అనంతపురం జిల్లాలో రథం దగ్ధం ఘటనపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. కనేకల్ మండలం హనకనహల్‌లో అర్థరాత్రి ఆలయ రథం దగ్ధమైంది. ఘటనను చంద్రబాబు ఖండించారు. అదికారులతో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఆగంతకులు నిప్పు పెట్టడంతో రథం కాలిపోయినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లి విచారణ చేయాలని కలెక్టర్, ఎస్పీని కోరారు. దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలన్నారు.

చైతన్యరథం



# క్యాడరే లీడర్..!

- కష్టించిన శ్రేణులకు గుర్తింపునిచ్చిన చంద్రబాబు
- నామినేటెడ్ పోస్టుల్లో సామాన్య కార్యకర్తలకు పెద్దపీట
- పార్టీ కేడర్, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అగ్రతాంబూలం
- తొలివిడత పదవులలో సామాజిక సమతూకం
- 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను ప్రకటించిన కూటమి
- ప్రకటించిన 99 పదవుల్లో యువతకు ప్రాధాన్యం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో టీడీపీ అధిష్టానం అసలు సిసలైన కార్యకర్తలకు పదవుల ప్రాధాన్యత కల్పించింది. తొలివిడతగా 99మందితో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో బీసీ, ఎస్సీ, మైనార్టీ, ఎస్టీలకు పెద్దపీట వేసింది. తొలివిడతలో 11మంది క్లస్టర్ ఇన్‌ఛార్జిలకు పదవులు లభించగా, అందులో ఒక క్లస్టర్ ఇన్‌ఛార్జికి ఛైర్మెన్ పదవి కట్టబెట్టింది. వీరితోపాటు 6గురు యూనిట్ ఇన్‌ఛార్జిలకు పదవులు లభించాయి. మొత్తం పదవుల్లో 20 కార్పొరేషన్లకు ఛైర్మెన్లు (తెలుగుదేశం 16, జనసేన 3, బీజేపీ 1), ఒక కార్పొరేషన్‌కు వైస్‌ఛైర్మెన్, వివిధ కార్పొరేషన్ల సభ్యులను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటించిన 99 పదవుల్లో యువతకు ప్రాధాన్యతనిచ్చారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పదవులు కట్టబెట్టారు. సామాజిక సమతూకం పాటిస్తూ సోషల్ ఇంజనీరింగ్‌తో తొలి విడత ప్రకటించిన పదవులపై పార్టీ క్యాడర్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రఘురామ కృష్ణంరాజు కోసం సీటు త్యాగం చేసిన అప్పటి సిటింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజుకు కీలకమైన ఏపీఐఐసీ ఛైర్మన్ పదవి లభించింది. మాజీ ఎంపీ, బీసీ నేత కొనకళ్ళ నారాయణరావుకు కీలకమైన ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ పదవి దక్కింది. అలాగే యువగళం పాదయాత్రలో వాలంటీర్ల కోఆర్డినేటర్‌గా పనిచేసిన అనిమిని రవినాయుడుకు శాప్ ఛైర్మన్ పదవి, మంగళగిరిలో పార్టీ విజయం కోసం కృషి చేసిన సీనియర్ బీసీ నేత నందం అబద్దయ్యకు పద్మశాలి కార్పొరేషన్, ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన మాజీమంత్రి పీతల సుజాతకు వినియోగదారుల కౌన్సిల్ ఛైర్మన్, మాదిగ సామాజికవర్గ ప్రముఖుడు పిల్లి మాణిక్యాలరావుకు లెదర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు లభించాయి. పొత్తు కారణంగా సీటు కోల్పోయిన అనకాపల్లికి చెందిన పీలా గోవింద సత్యనారాయణకు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవితో న్యాయం చేశారు. ఉత్తరాంధ్ర పార్టీ కోఆర్డినేటర్‌గా పనిచేసిన దామచర్ల సత్యకు కీలకమైన మారిటైం బోర్డు ఛైర్మన్ పదవి లభించింది. రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్య సాధనలో కీలకం కానున్న సీడాప్ ఛైర్మన్ పదవిని సీనియర్ నేత గునుపాటి దీపక్‌రెడ్డికి ఇచ్చారు. పొత్తు కారణంగా సీటు కోల్పోయిన నెల్లిమర్లకు చెందిన బీసీ నేత కర్రోతు బంగార్రాజుకు మార్క్‌ఫెడ్ ఛైర్మన్ పదవితో న్యాయం చేశారు. ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు, బీసీ నేత నూకసాని బాలాజీకి కీలకమైన టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి లభించింది. ఆర్టీసీ వైస్ ఛైర్మన్‌గా పిఎస్ మునిరత్నం, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, గృహనిర్మాణ బోర్డు ఛైర్మన్‌గా తాత్యబాబు, ట్రైకార్ ఛైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మగా లంకా దినకర్, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మన్నె సుబ్బారెడ్డి, ఏపీటీడీసీ ఛైర్మన్‌గా నూకసాని బాలాజీ, ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన), ఏపీటీపీసీ ఛైర్మన్‌గా వజ్జ బాబురావు, ఏపీ టిడ్కో ఛైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్ (జనసేన), పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్‌గా తోట మెహర్ సుధీర్ (జనసేన) నియమితులయ్యారు.

# సనాతన ధర్మం జోలికి రావొద్దు

## వైసీపీ నేతలకు డిప్యూటీ సీఎం పవన్ హెచ్చరిక

1న అలిపిరి మెట్లమార్గం ద్వారా తిరుమలకు - 2న స్వామిని దర్శించుకొని ప్రాయశ్చిత్త దీక్ష విరమణ - 3న తిరుపతిలో వారాహి సభ





విజయవాడ (చైతన్య రథం): సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ.. పిచ్చి వేషాలు, వెకిలి ప్రకటనలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైసీపీ నేతలను తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సనాతన ధర్మం జోలికి రావొద్దని హెచ్చరించారు. వైకాపా పాలనలో ఆలయాల్లో తప్పు జరిగిందని చెబితే అపహాస్యం చేసేవారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. అపవిత్రం జరిగినప్పుడు బాధ్యత ఉన్న వ్యక్తులు సమాధానం చెప్పాలన్నారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటన నేపథ్యంలో పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. దీనిలో భాగంగా మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో ఆలయ మెట్లను పవన్ శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

"నాపై విమర్శలు కాదు.. అపవిత్రం జరిగిందని తెలిసినప్పుడు మీ బాధ్యతేంటి? లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోంది. ఇప్పటికీ వైకాపా నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. సున్నిత అంశాలపై ఆ పార్టీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరం, దుర్మార్గం. ఇలాంటి పరిస్థితుల్లో పొగరుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. విమర్శించే వైకాపా నేతలకు చెబుతున్నా.. సనాతన ధర్మం జోలికి రావొద్దు. తప్పు జరిగితే ఒప్పుకోండి.. లేకపోతే సంబంధం లేదని చెప్పండి అని పవన్ హెచ్చరించారు.

### ప్రకాశ్ రాజ్‌పైనా ఆగ్రహం

సున్నితాంశాలపై నటుడు ప్రకాశ్ రాజ్ విషయం తెలుసుకుని మాట్లాడాలని పవన్ సూచించారు. ఆయనతోపాటు అందరికీ చెబుతున్నా.. విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు" అని పవన్ వ్యాఖ్యానించారు. "తిరుమలను ఇష్టారాజ్యంగా మార్చేశారు. మాజీ ఈవో ధర్మారెడ్డి ఎక్కడో కనిపించట్లేదు. విచారణకు రావాలంటే సుబ్బారెడ్డికి రికార్డులు ఇవ్వాలట. సనాతన ధర్మంపై పోరాటం చేస్తే నన్నెవరూ ఆపలేరు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుంది" అని డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యానించారు.

ఇదిలావుంటే.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో అక్టోబర్ 2న విరమించనున్నారు. అక్టోబర్ 1న తిరుపతి చేరుకొని అలిపిరి మెట్లమార్గంగుండా తిరుమలకు చేరుకుంటారు. 2న ఉదయం స్వామిని దర్శించుకుని, 11రోజుల ప్రాయశ్చిత్త దీక్ష విరమిస్తారు. 3న తిరుపతిలో నిర్వహించనున్న వారాహి సభకు పవన్ కళ్యాణ్ హాజరవుతారు.

# పీపీపీ.. మంచి ఫలితాలిస్తోంది!

- ఆచరణలో విజయవంతమైన విధానమిది
- గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్ స్పష్టం
- విజనరీ లీడరంటూ సీఎం చంద్రబాబుకు ప్రశంస
- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మర్యాదపూర్వక భేటీ
- రోడ్ల అభివృద్ధి, నిర్మాణంపై ఏపీ బృందం ఆరా
- ముగిసిన ఏపీ హైలెవెల్ కమిటీ పర్యటన




అమరావతి (చైతన్య రథం): గుజరాత్‌లో పబ్లిక్ ప్రవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణం మంచి ఫలితాలిస్తోందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తోన్న 14 రోడ్లు విజయవంతంగా అమలు చేస్తున్నామని, 2 లైన్ల రహదారులను 4 లైన్ల రహదారులుగా, 4 లైన్ల రహదారులను 6 లైన్ల రహదారులుగా అభివృద్ధి చేయడానికి మరికొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఏపీ రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి స్పష్టం చేశారు. పీపీపీ విధానంపై అధ్యయనానికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నేతృత్వంలోని బృందం గత రెండు రోజులుగా గుజరాత్‌లో పర్యటిస్తోన్న విషయం తెలిసిందే. రెండోరోజు పర్యటనలో భాగంగా మంగళవారం గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్‌ని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అహ్మదాబాద్‌లోని సీఎం కార్యాలయంలో భూపేంద్రభాయ్ పటేల్‌ను వాగ్దేవి ప్రతిమను బహూకరించి సత్కరించారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని గుజరాత్ సీఎం సైతం పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. గుజరాత్ ఆర్ అండ్ బీ శాఖను సైతం సీఎం భూపేంద్రభాయ్ పటేల్ చూస్తుండటంతో.. ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంలో గుజరాత్‌లో పబ్లిక్ ప్రవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణం గురించి, మంత్రి నేతృత్వంలో రాష్ట్ర బృందం సందర్శించిన ప్రాంతాల గురించి భూపేంద్రభాయ్ పటేల్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రబృందం గత రెండు రోజుల అధ్యయనం గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దాదాపు 15 నిమిషాలకు పైగా సాగిన భేటీలో.. పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ముఖ్యంగా రాష్ట్రంలో పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధిలో విజయం సాధించామని సీఎం పటేల్ స్పష్టం చేశారు. మరికొన్ని రహదారుల అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అలాగే గుజరాత్ రాష్ట్రంలోని పోర్టులు, ఎయిర్ పోర్టులు, మారిటైమ్ శాఖలనూ స్వయంగా తానే చూస్తున్నానని, మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో భారీ, మధ్యతరహా పోర్టులు మొత్తంగా 46 వరకు నడుస్తున్నట్టు సీఎం వివరించారు. దేశంలోనే అత్యధికంగా ఆర్ అండ్ బీ శాఖకు 15శాతం బడ్జెట్ కేటాయింపులు చేసే ఏకైక రాష్ట్రం తమదేనని పటేల్ స్పష్టం చేశారు.

అలాగే ఏపీ సీఎం చంద్రబాబు విజనరీ లీడర్ అని ప్రస్తుతిస్తూ.. ఆయన అనుభవం, దార్శనికతను ఈ సందర్భంగా పటేల్ కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ మరింత వేగంగా అభివృద్ధి దిశలో అడుగులు వేయగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్‌తో భేటీ అనంతరం మరికొన్ని ప్రాంతాలను మంత్రి ఆధ్వర్యంలోని బృందం సందర్శించింది. మంగళవారం పర్యటనలో నర్మదా నది రివర్ ఫ్రంట్, గాంధీనగర్ మెట్రో రైల్‌ను సందర్శించారు. అలాగే స్వాతంత్ర పోరాటంలో ఉప్పు సత్యాగ్రహం ఉద్యమానికి, మహాత్ముడి పోరాటాలకు కార్యక్షేత్రంగా నిలిచిన సబర్మతి ఆశ్రమాన్ని, గాంధీ ఆశ్రమాన్ని సైతం సందర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన నరేంద్రమోదీ స్టేడియంనూ పర్యటనలో భాగంగా మంత్రి ఆధ్వర్యంలోని కమిటీ సందర్శించింది. రెండు రోజుల గుజరాత్ పర్యటన మంగళవారంతో ముగియడంతో మంత్రి ఆధ్వర్యంలోని హైలెవల్ కమిటీ ఏపీకి తిరిగిరానుంది. సీఎం పటేల్‌తో భేటీలో మంత్రితోపాటు ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఏపీఆర్డీసీ ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# ఆధునిక సేద్యానికి శ్రీకారం

- ప్రతీరైతు సంతోషంతో సాగుచేసేలా ప్రత్యేక విధానం
- వ్యవసాయాధికారులు రైతులను అవగాహన కల్పించాలి
- గృహనిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి





ఏలూరు (చైతన్య రథం): రాష్ట్రంలోని ప్రతీ రైతు సంతోషంతో వ్యవసాయం చేసేలా ప్రత్యేక విధానాన్ని రూపొందించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లి మండలం సగ్గూరులో మంగళవారం జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వితో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. వ్యవసాయం, యువత ఉపాధికి ఎన్డీయే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని మంత్రి కొలుసు వివరించారు. పట్టణీకరణ, పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం, కూలీల కొరత వ్యవసాయాన్ని దెబ్బతీస్తోందన్నారు. ఈ తరుణంలో ప్రతీ రైతు సంతోషంతో వ్యవసాయం చేయడం, యువతను వ్యవసాయం వైపు మరల్చేందుకు ఆదునిక సేద్యాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా డ్రోన్లలో కృత్రిమ మేధస్సు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. వీటిని కొనుగోలుకు రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. వ్యవసాయంలో రాష్ట్రంలో 70 నుండి 80 శాతం మంది కౌలు రైతులేనని, బ్యాంకర్లు అందించే పంట రుణాలు లక్ష కోట్లలో కేవలం వెయ్యి నుంచి 2 వేల కోట్లు మాత్రమే కౌలు రైతులకు రుణాలు అందిస్తున్నారని, ఈ పద్ధతిని మార్చి కౌలు రైతులందరికీ బ్యాంకర్లు రుణ సౌకర్యం కల్పించేలా, సాగుచేసే కౌలు రైతుల పేరిట ఏడాదిపాటు చెల్లుబాటయ్యేలా వ్యవసాయ శాఖాధికారులు ధ్రువీకరణ పత్రాన్ని జారీచేస్తారన్నారు. ఈ ధ్రువీకరణ పత్రం ఆధారంగా బ్యాంకర్లు రుణాలను మంజూరు చేస్తారన్నారు. వ్యవసాయ పరిశోధనలు క్షేత్రస్థాయిలో పొలాల్లోకి వెళ్ళినప్పుడే పరిశోధనలకు సార్థకత చేకూరుతుందన్నారు. వ్యవసాయ శాఖాధికారులు ప్రతీరోజు గ్రామాలలో పర్యటించి, సాగులో మెళకువలు, ఉత్తమ యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు చేసిన సరికొత్త పరిశోధనలను చిన్న, సన్నకారు రైతులకు వివరించాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనకు అవసరమైన మెళకువలను రైతులకు తెలియజేయాలన్నారు. సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సమస్యను పరిశీలించి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన ధాన్యం బకాయిల సొమ్ము రూ.1640 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేసిందన్నారు. వరదల్లో నష్టపోయిన రైతులకు ఈనెల 25న పరిహారాన్ని బాధితుల ఖాతాలో జమచేస్తున్నారన్నారు. ఏలూరు జిల్లాలో 5786 మంది రైతులకు 7 కోట్ల రూపాయల పంటనష్ట పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాలో బుధవారం ముఖ్యమంత్రి వేస్తారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తిచేసి నూజివీడు ప్రాంత రైతుల సాగునీటి కష్టాలను తీరుస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి నాగార్జునసాగర్ ద్వారా నూజివీడు ప్రాంత రైతులకు ప్రస్తుత వ్యవసాయ సీజన్లో సాగునీరు అందిస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నూజివీడు నియోజకవర్గంలో చెరువులకు గండ్లు పడ్డాయని, వాటిని 32 కోట్లతో మరమ్మతులు చేయిస్తామని మంత్రి పార్థసారథి ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక జేడీలు హబీబ్ భాషా, నెహ్రూ బాబు, ఉద్యానవనాల శాఖ డిడి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో మంత్రి మండిపల్లి

విజయవాడ (చైతన్య రథం): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు వ్యవసాయాధికారుల సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అన్నమయ్య జిల్లా చినమండెం మండలం మల్లూరు గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేస్తోందన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించి.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మంగళ, బుధవారాల్లో ఉదయం, సాయంత్రం రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఉదయం 8:30 నుంచి 10:00 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన, 10:00 నుంచి 12:00 గంటల వరకు గ్రామసభ, అలాగే మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు గ్రామసభ, 4 నుండి 5:30 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన ఉంటుందన్నారు. రైతులకు సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ అందజేసి ఆదుకోవడం జరుగుతుందని, విత్తనాలు ఎరువులు సబ్సిడీతో అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా 80శాతం సబ్సిడీతో రైతులకు మంత్రి చేతుల మీదుగా ఉలవలు పంపిణీ చేశారు. రైతులకు ఎటువంటి భూసమస్యలు ఉన్న తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రనాయక్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# దోషులకు శిక్ష తప్పదు

## వైసీపీ నేతలపై మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి ధ్వజం

- అపచారానికి పాల్పడిన వైసీపీ ఎదురుదాడి చేస్తోంది
- నడివీధుల్లో బులుగు బ్యాచ్ డ్రామాలు కడుతోంది..
- ఎన్నిచేసినా.. దేవుడినుంచి తప్పించుకోలేరు



అమరావతి (చైతన్య రథం): వైసీపీ వెర్రి వేషాలకు సోషల్ మీడియాలో వైసీపీపై ఆగ్రహ జ్వాలలు వెల్లుబుకుతున్నాయని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'జగన్‌రెడ్డి అండ్ హిందూ సమాజానికి వెన్నుపోటు పొడిచింది. వైసీపీ మత్రపడే తరుణం ఆసన్నమవ్వడంతో బిగ్‌బాస్ కంటెస్టెంట్లుగా వెళ్లే ధ్యేయంతో ఆ పార్టీ నేతలు మీడియాముందు వీధి నాయకాలు ప్రదర్శిస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి ఒక్కపక్క భూమన ఒక్కపక్క పొన్నవోలు మరోపక్క. బులుగు బ్యాచ్ మొత్తం తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి.. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. శ్రీవారి మహా ప్రసాదానికి అపచారం చేసి.. వాళ్ళు చెప్పున్నదంతా పచ్చి అబద్ధాలని రుజువులు బయటకు వచ్చినా.. తప్పు చేశామన్న పశ్చాత్తాపం కనీసం లేకుండా ఎదురుదాడికి దిగడంపై దీపక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన అపచారానికి బాధ్యత వహించాల్సిన జగన్.. ప్రధాని మోదీకి అబద్ధాలతో లేఖ రాసి మరో తప్పు చేశారని ధ్వజమెత్తారు. మరోపక్క బులుగు బ్యాచ్ సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీపైన, ప్రభుత్వంపైన ఎదురుదాడి చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నించారని, ఆ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వైసీపీ హయాంలో తిరుమల కొండపై అన్యమత ప్రచారం సాగిన ఉదంతాలు వాస్తవమా.. కాదా..? గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుపతి పరిసర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో చర్చిలు వెలిశాయా లేదా? తిరుమలకు వెళ్లిన జగన్‌రెడ్డి.. నియమానుసారం టీటీడీకి డిక్లరేషన్ ఎందుకివ్వలేదు? ఆ దేవాలయ సంప్రదాయాన్ని ఎందుకు గౌరవించలేదు..? అని దీపక్‌రెడ్డి నిలదీశారు. గతంలో ఎస్టీడీ బూత్, జిరాక్స్ మిషన్ నడుపుకున్న కరుణాకర్ రెడ్డి ఈ రోజు వేల కోట్లు ఎలా సంపాదించాడని ప్రశ్నించారు. నేను నాస్తికుడిని, తిరుమల కొండ మీద రాయి మాత్రమే ఉందన్న వ్యాఖ్యలు చేసిన కరుణాకర్‌రెడ్డిని జగన్ ఎలా వెనకేసుకుని వస్తాడని ప్రశ్నించారు. తిరుమలలో జగన్ పరివారం మొత్తం వ్యాపారమే చేసిందని, 3,75,000 దర్శన టికెట్లు బ్లాక్‌లో అమ్ముకున్నది వాస్తవం కాదా..? నియోజకవర్గంలో ఉండే ఓటర్ లిస్టుకంటే ఎక్కువ టికెట్లు బ్లాక్‌లో అమ్ముకుని వ్యాపారం చేశారని దుయ్యబట్టారు. సీఎం ఆదేశానుసారం తనిఖీలు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు -రూ.550 కోట్ల దేవుడి సొమ్ము అనేక మార్గాల్లో దోచేశారని ప్రాథమిక ఇచ్చారని దీపక్‌రెడ్డి గుర్తు చేశారు. రానున్న రోజుల్లో పూర్తి వివరాలతో నివేదిక రాబోతోందని, అన్ని వాస్తవాలూ బయటకు రాబోతున్నాయని అన్నారు. "మీ హయాంలో తప్పులు జరిగాయి కనుక విచారణకు రండి' అని నాలుగుసార్లు నోటీసులు జారీ చేసినా, వైవీ సుబ్బారెడ్డి కనీసం సమాధానం కూడా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అసలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సుబ్బారెడ్డి ఎందుకు కోర్టును ఆశ్రయించారో ప్రజలకు సమాధానం చెప్పాలని దీపక్‌రెడ్డి నిలదీశారు. అపచారం జరిగిందని సాంకేతికంగానూ ధృవీకరణ అయినా.. ప్రపంచవ్యాప్తంగావున్న శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పకుండా నిస్సిగ్గు రాజకీయం చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ప్రజల మనోభావాలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సిట్ విచారణకు ఆదేశించారని, అపచారానిక పాల్పడిన బాధ్యులు జైలుకెళ్లడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి హెచ్చరించారు.

# చేపలకూ కక్కుర్తిపడ్డారు!

**ప్రభుత్వ సంపదను కొల్లగొట్టిన వైసీపీ నేతలు - జోగి రమేష్ సారథ్యంలోనే లూటీ జరిగింది.. చర్యలు తీసుకోవాలంటూ శీతన్నపల్లివాసి ఫిర్యాదు**





అమరావతి (చైతన్య రథం): మాజీ మంత్రి జోగి రమేష్ అండదండలతో వైసీపీ నేతలు కొల్లాటి బాలగంగాధరరావు, కొల్లాటి పోతురాజు, సత్యనారయణ, తిరుమాను రమేష్‌లు కృత్తివెన్ను మండలం శీతనపల్లి వద్దనున్న 50 ఎకరాల మంచినీటి చెరువులోని చేపలను దోచుకెళ్లారని.. ఆ ఉదంతానికి అప్పటి ప్రభుత్వ అధికార్లు సైతం సహకరించారంటూ.. వారిపై చర్యలు తీసుకోవాలని పెదసింగు దావీదు అనే వ్యక్తి మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీని సమర్పించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి, బీదా రవిచంద్ర, ఆచంట సునీత, ఉండవల్లి శ్రీదేవిలు ప్రజలనుంచి వినతులు స్వీకరించి చర్యలకు ఆదేశించారు. పెదసింగు తన అర్జీలో.. పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి దక్కాల్సిన సొమ్ములను వైసీపీ నేతలు కొట్టేశారని, దీనిపై నాడు టీడీపీ నేతలు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. చేపల తరలింపును గ్రామస్తులు అడ్డుకున్నా.. వైసీపీ నేతలు దౌర్జన్యంతో యథేచ్ఛగా దోపిడీకి పాల్పడ్డారని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని పెదసింగు కోరారు.

అదే కొల్లాటి పోతురాజు, కొల్లాటి బాలగంగాధరరావు, రేవు ఏసుబాబు, తిరుమాని సత్యనారాయణ, కొల్లాటి ఆంజనేయులు, కొల్లాటి ఏసుబాబులు జోగి రమేష్‌తో కలిసి చంద్రబాబు ఇంటిపై ఆనాడు మారణాయుధాలు, కర్రలు దాడి చేశారని.. పోలీసు విచారణ జరిపించి వీరిపై చర్యలు తీసుకోవాలని కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం పల్లెపాలెంకు చెందిన పెదసింగు నేడు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించారు.

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో బ్యూటీపార్లర్ నడుపుకుంటున్న మహిళ తన సమస్యను గ్రీవెన్స్ దృష్టికి తీసుకొచ్చారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి.. అదే కాలనీకి చెందిన టైలర్ కుళాయప్ప తనను బలాత్కరించి సెల్‌ఫోన్‌లో రికార్డు చేశాడని ఆవేదనతో చెప్పుకుంది. పదే పదే తనను కలవాలని బెదిరిస్తున్నాడని.. తన కుమార్తెలను సైతం రూంకు తీసుకురావాలని బెదిరిస్తున్నాడంటూ ఆవేదన వ్యక్తం చేసింది. అతనినుండి తనకు, కుటుంబానికి ప్రాణహాని ఉందని నేడు గ్రీవెన్స్‌లో నేతలకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు అధికారులకు ఫోన్‌చేసి సమస్యను పరిష్కరించాలని నేతలు ఆదేశించారు.

కడప నగరం చిన్నచౌక్ వాసులు ఓలేటి హనుమంతరావు, తోట హరిప్రసాద్‌తో పాటు పలువురు గ్రీవెన్స్‌కు అర్జీని ఇస్తూ.. దాదాపు 100మందినుంచి చిట్టీలు కట్టించుకుని రూ.20 కోట్లు జమచేసుకుని పోతినేని నారాయణ ఇంట్లో ఉండే వ్యక్తి పరారయ్యాడని.. అతన్ని పట్టుకుని తమకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు గ్రీవెన్స్‌లో వాపోయారు.

సత్యసాయి జిల్లా ఓబులదేవరచెరువు మండలం బింగాలవారిపల్లికి చెందిన సోమశేఖర్‌రెడ్డి అర్జీని సమర్పిస్తూ.. తన కొడుకును వైసీపీకి చెందిన వ్యక్తి పనికోసం టాన్జానియా దేశానికి పంపాడని, ఇప్పుడు తాము పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరడంతో తప్పుడు కేసుపెట్టి తన కొడుకును ఇబ్బంది పెడుతున్నారని.. 10 రోజుల నుండి ఫోన్ చేయడంలేదని.. తమకు న్యాయం చేయాలని నేతలకు విన్నవించుకున్నారు. అర్జీలు స్వీకరించిన నేతలు టాన్జానియా ఎన్నారై విభాగంతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేశారు. కర్నూలు టౌన్‌లోని నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద కూల్‌డ్రింక్ షాపే తమ కుటుంబానికి జీవనాధారమని, దాన్ని తొలగించడంతో జీవనాధారంకు దెబ్బతిందని, ఆడపిల్లల చదువుకు ఫీజులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని.. షాపు పెట్టుకోడానికి అనుమతి ఇప్పించాలంటూ మార్నేని మల్లేశ్వరి నేతలకు విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా ఎండ్లూరులో టీటీడీ దేవస్థానం అధికారులు.. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, ఎంట్రన్సు ఆర్చి, కాంపౌండు వాలు నిర్మాణానికి అంగీకరించి.. ఇప్పుడు ఆలయం మాత్రమే నిర్మిస్తామంటున్నారని, ఈ విషయాన్ని పరిశీలించి కాంపౌండ్ వాల్, ఆర్చి కూడా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కె రాము అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో నేతలను కోరాడు.

**- మహిళపై అత్యాచారం.. ఫోన్‌లో రికార్డు చేసి బెదిరింపులు**
**- చీటీలు కట్టించుకుని.. రూ.20కోట్లతో పరారీ**
**- కాల్వ కోసం పొలాలు తీసుకుని అన్యాయం చేస్తున్నారు**
**- ప్రజావేదికకు ఫిర్యాదుల వెల్లువ**
**- పరిష్కరిస్తామంటూ అర్జీలు తీసుకున్న తెదేపా నేతలు**





టైలరింగ్ వృత్తి చేసుకునే తన తండ్రి.. జనరల్ మెడిసిన్ చేయడానికి రష్యా పంపారని.. అకస్మాత్తుగా తండ్రి మరణించడంతో ఆర్థిక సమస్య తలెత్తిందని, తన చదువుకు సాయంచేసి ఆదుకోవాలని తిరుపతి జిల్లా రేణిగుంట మండలానికి చెందిన పైనేటి చైతన్య గ్రీవెన్స్‌లో నేతల ముందు వాపోయారు. సాయం చేయమంటూ అర్జీ సమర్పించారు. పర్చూరు నియోజకవర్గం కారంచేడు మండలం నాయుడువారిపాలెంలో చీరాల కాలువ (ఆలేరు కాలువ) తవ్వకంలో తమ పొలంతోపాటు గ్రామంలోని రైతులది 119 ఎకరాలు పోయిందని.. దానికి నేటికీ నష్టపరిహారం ఇవ్వలేదని... అడిగితే అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని.. తాము ఆత్మహత్య చేసుకుంటామన్నా పట్టించుకోవడం లేదని తానంగి వీరాంజనేయుడు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు. రైతులకు న్యాయం చేసి.. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఏలూరు జూట్ మిల్లు మూసివేతతో విజయవాడకు వచ్చి పాల ఫ్యాక్టరీవద్ద వ్యాపారం చేసుకుంటున్న తాను వరదల కారణంగా వ్యాపారంపోయి ఇబ్బందులలో ఉన్నానని, ఇద్దరు ఆడపిల్లలున్న తనను ఆదుకోవాలని కె. రాజేష్ నేడు గ్రీవెన్స్‌లో అర్జీని పెట్టుకున్నాడు.

ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలానికి చెందిన మేకల తిరుపతయ్య యాదవ్.. తాను 2018లో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు ఖర్చు పెట్టానని.. ఇప్పటికీ ఒక్క రూపాయి రాలేదని.. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, తన సమస్యను పరిష్కరించి రావాల్సిన డబ్బులు ఇప్పించాలంటూ అర్జీ పెట్టుకున్నాడు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట ఏపీ రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపల్ కె పద్మావతి.. వైసీపీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ.. స్కూల్లో రాజకీయాలకు తావిస్తూ విద్యార్థులు, టీచర్లను ఇబ్బంది పెడుతోందని.. ఆమెపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. రాబోవు డీఎస్సీ నోటిఫికేషన్ పరిమితి 46 ఏళ్లకు పెంచాలని పలువురు నిరుద్యోగులు నేతలను అర్జిని సమర్పించారు. 2018 నుండి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో చాలా మంది వయసు రిత్యా నష్టపోవాల్సి వచ్చిందని, వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచి 46 చేయాలని వేడుకున్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం నెక్కొంది పంచాయతీకి చెందిన పెద్దఅలసాపురం గ్రామస్తులు విన్నవించు కుంటూ.. వెనుకబడిన తరగతి కుటుంబాల ప్రజలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించారని.. అయితే, దారి లేకపోవడంతో అంతిమ సంస్కారాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోందని.. దయచేసి దారి సమస్య పరిష్కరించాలని వేడుకున్నారు.







# హామీల అమలు ఘనత కూటమిదే

## బీసీ సంక్షేమ మంత్రి సవిత ఉద్ఘాటన





అమరావతి (చైతన్య రథం): ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చగల సత్తా ఎన్డీయే ప్రభుత్వానికే ఉందని, వంద రోజుల పాలనలో ఎన్నో హామీలు అమలుచేసి అభివృద్ధిక బాటలు వేశామని బీసీ సంక్షేమ శాఖామంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. వంద రోజుల పాలనలో వెయ్యి అడుగులు ముందుకు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి 'మన మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి పిలుపునివ్వడం తెలిసిందే. ఆ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం యర్రయ్యగారిపల్లిలో పర్యటించి ఎన్డీయే ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. యర్రయ్యగారిపల్లె నుండి మేరెడ్డిపల్లి వరకు కోటి 14 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్ నిర్మాణానికి మంత్రి సవిత ఈ సందర్భంగా శంకుస్థాపన చేసారు. ఎర్రయ్యగారిపల్లిలో ఎంపీపీ స్కూల్ బిల్డింగ్ కాంపౌండ్‌వాల్ నిర్మాణానికై 14 లక్షల నిధులతో భూమి పూజ చేశారు. అలాగే, యర్రయ్యగారిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి 8 లక్షల నిధులతో భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలకు అన్ని పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. రెండేళ్లుగా పెన్షన్లు ఇవ్వకుండా గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పేదల పింఛన్ల పెంపునకు ఐదేళ్ల సమయం తీసుకున్న వైసీపీ.. ఎన్డీయేపై అసత్యాలతో బురద జల్లడం విడ్డూరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్దకొడుకుగా అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నమాట ప్రకారం పింఛనులను భారీగా పెంచి పేదలకు భరోసా ఇచ్చారని సవితమ్మ వివరించారు. అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు గురించి త్వరలో ప్రభుత్వం ప్రకటన చేయనుందని మంత్రి సవితమ్మ వివరించారు. కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పీఆర్‌లోని కారుణ్య నియామకాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ సమీక్ష



అమరావతి (చైతన్య రథం): పంచాయతీరాజ్ సంస్థల్లో పనిచేసే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉద్యోగులు, వాటి పరిధిలో ఉండే ఉపాధ్యాయులు మరణిస్తే వారసులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలిచ్చే ప్రక్రియపై ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం సమీక్షించారు. కారుణ్య నియామకాలుపై పలు అర్జీలు వస్తున్న దృష్ట్యా ఈ అంశంపై అధికారులతో సమావేశమయ్యారు. నియామకాల ప్రక్రియలో నెలకొంటున్న జాప్యం, నిబంధనలపై వివరాలు తీసుకున్నారు. మరణించిన ఉద్యోగులు పంచాయతీరాజ్ సంస్థల పరిధిలో ఉన్నందున వారి వారసులకు అదే సంస్థల్లో నియమించాల్సి ఉంటుందని, ఖాళీలు తక్కువ ఉండటంతో కారుణ్య నియామకాలు ఆలస్యమవుతుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పీఆర్ సంస్థలలో కారుణ్య నియామకాల జాబితాలో వేచి చూస్తున్నవారికి, జిల్లా కలెక్టర్ కామన్ పూల్‌లో ఉన్న ఖాళీలలో అవకాశం కల్పించే అంశంపై చర్చించారు. ఈ దిశగా నియమకాలు చేసే విషయంపై సాధారణ పరిపాలన శాఖతో చర్చించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## కల్తీ నెయ్యి దోషులను కఠినంగా శిక్షించాలి

- టీటీడీని గత జగన్ ప్రభుత్వం అపవిత్రం చేసింది
- ఇది మంచి ప్రభుత్వమని ప్రజలే ప్రశంసిస్తున్నారు
- పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి



విజయనగరం (చైతన్యరథం): తిరుమల ప్రసాదం లడ్డూ విషయంలో జగన్ ప్రభుత్వం రూ.532 కోట్లు కైంకర్యం చేయడం తాజాగా వెలుగులోకి రావడం విస్మయానికి గురి చేస్తుందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. కల్తీ నెయ్యి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. సాలూరు నియోజకవర్గం మెంటాడ మండలం జాక్కువ గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. గ్రామస్తులు మేళతాళాలు, నృత్యాలు, నుదుటిన తిలకం దిద్ది పూలవర్షంలో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వందరోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సభలో మాట్లాడుతూ టీటీడీని గత జగన్ ప్రభుత్వం అపవిత్రం చేసిందని మండిపడ్డారు. ఘటనపై విచారణ జరిపించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. 100 రోజుల కూటమి పరిపాల నను ఇది మంచి ప్రభుత్వమని ప్రజలే ప్రశంసిస్తున్నారని అన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది ఒక చంద్రబాబుకే సాధ్యమని ప్రశంసించారు. ఇది మంచి మనసున్న ప్రభుత్వం అని ప్రజల చేత మెప్పు పొందిందని వివరించారు. మెంటాడ మండలంలోని గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.6 కోట్ల నిధులు సీఎం నిధులు మంజూరు చేశారని 3 నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అనంతరం మెంటాడ మండలం జక్కువ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి జోడెద్దులతో దుక్కుదున్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంట పొలాలపై రసాయనాలు పిచికారీ చేసే డ్రోన్‌ను ప్రారంభించారు.

# 30వరకు హజ్ దరఖాస్తు గడువు పొడిగింపు

- మరోసారి గడువు పొడిగించిన కేంద్ర హజ్ కమిటీ
- గన్నవరంనుంచి వెళ్లే యాత్రికులకు రూ.లక్ష సాయం
- ఏపీ మైనార్టీ సంక్షేమ, న్యాయ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి (చైతన్య రథం) హజ్-2025కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు గడువును హజ్ కమిటీ ఆఫ్ ఇండియా మరోసారి పొడిగించినట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హజ్ దరఖాస్తుల ఫారాలను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట ఆగస్టు 13న ప్రారంభించి చివరి తేదీ సెప్టెంబర్ 9గా నిర్ణయించిందని, ఈ గడువును ఈనెల 23వరకు పొడిగించిందన్నారు. తాజాగా దరఖాస్తు గడువును 30వరకు కేంద్ర హజ్ కమిటీ మరోసారి పొడిగించిందన్నారు. హజ్ యాత్ర కోసం దరఖాస్తులన్నీ ఆన్‌లైన్ ద్వారానే స్వీకరించడం కోసం కేంద్ర హజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లేందుకు ఇప్పటివరకు 1937మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో 1589 దరఖాస్తులు అన్ని అంశాలతో కరెక్ట్‌గా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తీసుకున్న చర్యల్లో భాగంగా.. ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్టునుంచి హజ్‌కి వెళ్లే యాత్రికులకు మాత్రమే ఈ సౌలభ్యం ఉంటుం దని మంత్రి ఫరూక్ తెలిపారు. రాష్ట్రంనుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

### మైనారిటీ యువత కోసం రూ.105 కోట్లతో ప్రణాళిక

రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యనిస్తూ రూ 105 కోట్లతో మూడు సెంటర్స్ ఫర్ ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా మైనారిటీ యువత నైపుణ్యాభి వృద్ధిని పెంపొందించేందుకు కార్యాచరణ అమలు చేయనున్నట్లు మంత్రి ఫరూక్ తెలి పారు. ఒక్కొక్క కేంద్రాన్ని రూ.35 కోట్లతో మైనారిటీ జనాభా ఎక్కువున్న గుంటూరు, నంద్యాల, అనంతపురం జిల్లా కేంద్రాలలో నెలకొల్పనున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా ఏఐ మరియు డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌వంటి అధిక డిమాండువున్న అధునాతన కోర్సులలో మైనార్టీ యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా మైనార్టీలు ఆర్థికంగా ఎదిగేందుకు, స్వయంసమృద్ధితో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, సాఫ్టువేర్ తదితర రంగాలలో అడుగుపెట్టి నిలదొక్కుకోవడం ద్వారా ఉన్నతస్థాయికి చేరుకునేందుకు దోహదపడు తుందని మంత్రి ఫరూక్ అభిప్రాయపడ్డారు.

# ఇకపై లాభసాటిగా వ్యవసాయం



- పొలం పిలుస్తోంది లక్ష్యం అధిక దిగుబడి
- ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన
- రైతు సమస్యల పరిష్కారానికీ సూచనలు
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): అన్నదాతను ఆదుకోవడమే లక్ష్యంగా.. సాగులో పెట్టుబడులు తగ్గించి పంటల దిగుబడిని, రైతన్న ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సాంకేతిక పద్ధతులు, సాగు మెళకువలు, పంట ఉత్పత్తులు, ఎరువులు, పంట తెగుళ్లపై అవగాహన కల్పించడం, రైతులను చైతన్యపరిచే కార్యక్రమాలు సాగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కాకరపర్రులోని ఒక వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంతో పురుగుల మందు పిచికారీ చేసే ప్రదర్శనలో మంత్రి పాల్గొన్నారు. సాగు వ్యయాన్ని తగ్గించడం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, మెరుగైన సాగు పద్ధతులు అవలంభించడం, రైతుల ఆదాయస్థాయిని పెంచడం లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని మంత్రి దుర్గేష్ వివరించారు. వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో రెండు రోజులపాటు పొలం పిలుస్తోంది జరుగుతుందన్నారు. రైతన్నలకు వ్యవసాయానికి అయ్యే ఖర్చును తగ్గించి, దిగుబడి పెంచే విధంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించాలన్నారు. రైతాంగం అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో సాగులో ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తామన్నారు. మన వ్యవసాయానికి శాస్త్రీయంగా కొత్త విధానాలు ఏంవస్తున్నాయి?, తద్వారా పెట్టుబడులు తగ్గించుకోవడం దిగుబడులు పెంచుకోవడం అన్న అంశంపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రసాయనాలు వినియోగంతో సాగు ఖర్చు పెరుగుతుందన్నారు. వ్యవసాయ సాగు పద్ధతులపై రైతన్నలకు విజ్ఞానం కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అందించిన సలహాలు, సూచనలు పాటిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పొలం పిలుస్తోంది అనే మాటలేదని, వ్యవసాయానికి గిట్టుబాటులేకుండా చేశారని మంత్రి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, జిల్లా ప్రాజెక్టు అధికారి బి తాతారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం లాభసాటిగా మార్చడమే చంద్రన్న ఆశయం



### ఇక వారంలో మూడురోజులు పొలంలోనే అధికారులు - పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంత్రి సవిత

నిడిమామిడి (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని చేనేత, జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం నిడిమామిడి పంచాయతీలో జిల్లా వ్యవ సాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిడి మామిడి గ్రామంలో వరి సాగు చేసిన వెంకటరాముడు పొలాన్ని మంత్రితో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సందర్శించారు. అనంతరం నిడి మామిడి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్ పాలనలో వ్యవసాయాన్ని తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. రైతులకు ఎలాంటి రాయితీ పరికరాలు అందించలేదని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు డ్రిప్పులను రాయితీతో అందిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని రైతులకు ఒక పండుగగా మార్చాలన్న ఉద్దేశంతో పొలంబడి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వ్యవసాయ అధికారులు వారంలో మూడురోజులు రైతుల పొలాల్లో ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమ న్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని అన్నారు. ప్రతి రైతు సాగుచేసిన పంటను తప్పకుండా ఈ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని సూచించారు. రైతులు పంట మార్పిడి చేసి పంట దిగుబడి పెంచుకుని ఆదాయాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.



రాయలసీమ రైతాంగానికి హంద్రీనీవా ఒక వరమన్నారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలా లను వెనుకబడిన అనంత, సత్యసాయి ఉమ్మడి జిల్లాకు తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకో వాలని ఆలోచనతో ఈ ప్రభుత్వం హంద్రీనీవా కాలువను వెడల్పు చేసే కార్యక్రమానికి నిర్ణయం తీసుకుందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తి అయితే రాయలసీమ సస్య శ్యామలం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జేడీఏ సుబ్బారావు, ఆర్డీవో భాగ్యరేఖ, తహసీల్దార్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో పాపాలు రోత..

# సాక్షితో కడుక్కోలేరు!

- లోకేష్ ట్వీట్‌నూ తప్పుగా వక్రీకరించి అసత్య కథనాలు
- టీటీడీకి కల్తీని కనిపెట్టే లేబొరేటరీ లేదని ఈవోనే చెప్పారు
- ఎన్‌డీడీబీకి జూన్ 12, 20, 25, జూలై 4 ట్యాంకర్ల శాంపిల్స్
- దాని రిపోర్టులు వచ్చాకే ప్రభుత్వం దిద్దుబాటుకు దిగింది
- తక్షణమే నందిని నెయ్యిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంది
- ఐజీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించి కఠిన చర్యలు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

మంగళగిరి (చైతన్యరథం): తిరుమలలో మీరు చేసిన పాపాలు వక్రభాష్యాలతో తుడిచి పెట్టలేరు.. సాక్షి బురద పత్రికతో పాపాలు కప్పిపుచ్చుకోలేరని జగన్‌రెడ్డిపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల కేం ద్రంగా గత ప్రభుత్వంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా... కరుణాకర్ రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, సొంత బంధువర్గం చేసిన అక్రమాలు, పాపాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అన్నింటికన్నా మించి వీరు క్షమించరాని మహా పాపం లడ్డూ ప్రసాదం కల్తీకి డబ్బు కక్కుర్తి తో ఏఆర్ ఫుడ్స్ వంటి కంపెనీలతో కుమ్మక్కు కావడం. నిజాలు బట్టబయలు కావడంతో ప్రపంచవ్యాప్తంగా అన్ని మతాల వారు నిర్ఘాంతపోయారు. అయినా కూడా జగన్ రెడ్డి అండ్ కో ఒక అవినీతి బురద పత్రికను అడ్డంపెట్టుకుని తప్పుడు రాతలు రాయిస్తూ వక్రభాష్యాల తో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీలి మీడియాలో కొంత మంది పెయిడ్ ఆర్టిస్టులను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో ట్వీట్‌లను పెట్టించడం, స్టేట్‌మెంట్లు ఇప్పించడం వంటి కార్యక్రమాలకు తెరలేపారన్నారు. నారా లోకేష్ పెట్టిన ట్వీట్‌లో ఏఆర్ ఫుడ్స్ కంపెనీతో కుమ్మక్కై మే 8, 2024న ఎవరి హయాంలో అయితే ఏఆర్ ఫుడ్స్‌కు పర్చేజ్ ఆర్డర్ ఇచ్చారో ఆ కంపెనీ మే 15న 8 ట్యాంకర్ల నెయ్యిని సరఫరా చేసింది. ఆ 8 ట్యాంకర్ల నెయ్యిలో 4 ట్యాంకర్ల నెయ్యి వాడారు. వాటి శాంపిల్స్ తీసుకుని ఎడీడీబీకి పంపించి రిపోర్టులు తీసుకున్నాం. జంతువుల కొవ్వు కలిసిందని బయటపడటంతో ఆ నాలుగు ట్యాంకర్లను నిలిపివేయడం జరిగిందని ఆ ట్వీట్‌లో చాలా స్పష్టంగా వివరించారు. అయితే ఆ నాలుగు ట్యాంకులను అసలు వాడలేదని ప్రజలను తప్పుదారి పట్టించేలా రోత రాతలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఒకమాట చెబుతుంటే నారా లోకేష్ ఇంకోమాట చెబుతున్నారని వక్రభాష్యాలు చెప్పడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

### శుద్ధమైన ఆవు నెయ్యి ఉంటుందని నమ్మగలమా?

ఏఆర్ ఫుడ్స్ వారు 8 ట్యాంకర్ల నెయ్యి సరఫరా చేస్తే 4 ట్యాంకర్ల నెయ్యిని వాడినప్పుడు వాటిలో శుద్ధమైన ఆవు నెయ్యి ఉంటుందని నమ్మగలమా? అని ప్రశ్నించారు. మొదటి నాలుగు ట్యాంకర్ల నెయ్యిని ఏదైతే తిరుమల కొండపై ఉన్న లేబోరేటరీలో స్వచ్ఛత మాత్రమే కనుగొనేది మాత్రమేనని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో అడ్వాన్స్ లేబోరేటరీ లేదు. ఆ లేబరేటరీలో కేవలం రంగు, మాయిచ్చర్, ఫ్యాటీయాసిడ్స్, ఆర్ఎం వాల్యూ, మినరల్ ఆయిల్స్ ఏమైనా కలిశాయో తెలుసుకునే సౌకర్యం మాత్రమే ప్రస్తుతం ఉంది. యానిమల్ ఫ్యాట్ లాంటి కలుషితమైన పదార్థాలు కలిశాయని చెప్పే లేబోరేటరీ లేదన్న విషయాన్నే ఈవో చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి శాంపుల్స్‌ను ఎడీడీబీకి పంపించడంతో ఇలాంటి అకృత్యాలు బయటపడ్డాయ న్నారు. ఏవైతే 4 ట్యాంకర్ల నెయ్యిని వాడాక భక్తుల నుంచి లడ్డూలు వాసన వస్తుందని ఫిర్యాదులు వచ్చా యో అప్పుడు ఈవో శ్యామలరావు మిగతా 4 ట్యాంకర్ల నెయ్యిని ఎడీడీబీకి నమూనాలు పంపారని తెలిపారు. మొదటి 4 ట్యాంకర్లు జూన్ 12, 20, 25న, జూలై 4న వచ్చాయన్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. తప్పుడు రాతలు, వక్రభాష్యాలతో ఇంకా ఏదో తప్పించుకోవాలని రోత పత్రికలను అడ్డుపెట్టుకుని ఇటువంటి పిచ్చి ప్రయత్నాలు చేస్తున్న వారి దుర్బుద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. ఇక రెండోది జూలై 23న రిపోర్టు వచ్చిన తర్వాత సెప్టెంబరు 18, 19 తేదీ వరకు దేనికి ఆగారు..టీడీపీ ప్రభుత్వం ఆ వాస్తవాన్ని ఎందుకు బయటపెట్టలేదని పదే పదే మాట్లాడుతున్నారు. జగన్ రెడ్డి కూడా తన లేఖలో అదే విషయాన్ని ప్రస్తావించారు. ఈ విషయాన్ని కూడా ప్రజలు ఆలోచించి ఈ ప్రభుత్వం లో టీటీడీ తీసుకున్న చర్యలు కూడా గమనించాలని సూచించారు. ఎప్పుడైతే ఆ రిపోర్టు బయటకు వచ్చిందో అప్పుడే 4 ట్యాంకర్ల నెయ్యిని సీజ్ చేయడం, ఏఆర్ ఫుడ్స్‌ని బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై చర్యలకు ఉపక్రమించడం, విజిలెన్స్ విచారణకు ఆదేశించడం, ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించడం వంటి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించిందన్నారు. మళ్లీ కొత్త టెండర్‌ను ఆహ్వానించి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ వారి నందిని ఘీని సరఫరా పునరుద్ధరించడం జరిగిందని వివరించారు. ఎప్పుడైతే ఈ రిపోర్టు బయటకు వచ్చిందో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించి దీని వెనుక బాధ్యులు ఎవరున్నారో విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్టు చెప్పారు. వైవీ సుబ్బారెడ్డికి, ఏఆర్ ఫుడ్స్‌కు నోటీసులు ఇచ్చింది. విజిలెన్స్ ప్రాథమిక విచారణ తర్వాత ముఖ్యమంత్రికి ఒక నివేదిక ఇచ్చింది. అప్పుడు ముఖ్యమంత్రి ఈ వ్యవహారాన్ని వెల్లడించారని పేర్కొన్నారు. అన్ని రకాలుగా స్పష్టమైన తరువాతే బాధ్యతగా మాట్లాడారన్నారు. జగన్‌రెడ్డి 2 నెలలు ఎందుకు ఆగారు అని ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు.




### పందికొవ్వును బంగారం అంటావా...

జగన్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టులో పిటిషన్ వేస్తాడు. బంగారంలో రాగి కలుపుతారు..రాగిలో బంగారం కలుపుతారా అంటూ లాజిక్ చెబుతు న్నారు. అంటే పంది కొవ్వు బంగారంతో పోల్చుతూ రాగి లాంటి ఆవు నెయ్యిలో కలుపు తారా అని మాట్లాడుతున్నాడు. హిందువుల మనోభావాలతో ఆటలు ఆడుకుంది చాలక పంది కొవ్వును బంగారం అంటావా దుర్మార్గుడా....పాపాత్ముడా..యూజ్ లెస్ ఫెలో అని మండిపడ్డారు. తాడేపల్లి నుంచి వచ్చిందా నీకు స్క్రిప్ట్... నీ నాయకుడు జగన్‌రెడ్డి మాట్లాడ మంటే మాట్లాడావా అంటూ ధ్వజమెత్తారు. రూ.1200 విలువైన పంది కొవ్వును ఎవరైనా ఆవు నెయ్యిలో కలుపుతాడా అంటూ బుకాయించే మాటలు మాట్లాడుతున్నాడు. ఈరోజు ఆన్‌లైన్‌లో చూస్తే టాలో ఆయిల్ కిలో రూ.50 ఉంది. ఇలాంటి విషయాలు నాకు చెప్ప డానికి కూడా చాలా బాధగా ఉంది. కాసులకు కక్కుర్తిపడి మళ్లీ ఇలాంటి మాటలు మాట్లాడుతారా అని ప్రశ్నించారు.

### టెండర్ డాక్యుమెంట్లను మార్చేశారు...

టెండర్ డాక్యుమెంట్లను మార్చేసి వైవీ సుబ్బారెడ్డి రిజల్యూషన్ నెంబర్ 371, 29 ఫిబ్రవరి 2020న మారుస్తూ సంతకం పెట్టారు. గతంలో ఆవు నెయ్యి సప్లయర్స్ ఎవరైతే ఉన్నారో వారు మూడేళ్ల అనుభవం ఉన్న వాళ్లే టెండర్‌లో పాల్గొనాలి. దాన్ని ఒక సంవత్సరానికి తగ్గించింది మీరు కాదా? కంపెనీ రూ.250 కోట్ల మినిమం టర్నోవర్ ఉండాల్సి ఉండగా దాన్ని రూ.150 కోట్లకు తగ్గించింది మీరు కాదా? అంతేకాకుండా మినిమం కలెక్టింగ్ కెపాసిటీ 4 వేల లీటర్లు ఫర్ డే ఉండాల్సి ఉండగా దాన్ని పూర్తిగా తీసేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. పనికిమాలిన కంపెనీని తెరమీదకు తీసుకువచ్చి నందినిని తరిమేసి ఇన్ని పాపాలు చేసి మీరు మాట్లాడతారా అంటూ ధ్వజమెత్తారు. కూటమి రీవర్స్ టెండరింగ్ విధానాన్ని జీవో నెం.40ని రద్దు చేసింది సెప్టెంబర్ 15. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నుంచి రూ.470కి నేడు నందిని నెయ్యిని టీటీడీ కొనుగోలు చేస్తోంది. భవిష్యత్తులో రీవర్స్ టెండరింగ్ విధానం లేకుండా ఎన్డీయే చర్యలు చేపడుతుంది. ఎన్‌డీడీబీ నివేదికపై ఏఆర్ ఫుడ్స్ తప్పు పట్టగా వారికి కూడా నోటీసులు పంపింది. లోకేష్ ట్వీట్‌ను తప్పుబట్టడం మంచిది కాదు. లోకేష్ ఒకమాట చంద్రబాబు ఒక మాట్లాడరు. వాస్తవాలు ఎప్పుడూ ఒకేలాగా ఉంటాయి. ప్రభుత్వం ఐజీ స్థాయి వారితో దర్యాప్తు చేయించి బాధ్యులపై చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిట్ ద్వారా విచారణ చేసి తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని స్పష్టం చేశారు.

# వెల్లివిరిసిన దాతృత్వం

## సీఎం సహాయనిధికి భారీగా విరాళాలు



కోటి చెక్కును అందజేస్తున్న
చెన్నైకి చెందిన జేఎస్ ఆర్ ఇన్‌ఫ్రా అధినేత జే. శేఖర్ రెడ్డి



కోటి చెక్కు అందజేస్తున్న
కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్ బొల్లినేని భాస్కరరావు.




రూ.95 లక్షల చెక్కును కైకలూరు నియోజకవర్గ మత్స్యకారుల కుటుంబాల తరపున అందజేస్తున్న కైకలూరు ఎమ్మెల్యే కామినేని




కోటి చెక్కును అందజేస్తున్న
ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని

అమరావతి (చైతన్య రథం): వరదల్లో నష్టపోయిన బాధితులకు సహాయం చేయడానికి దాతలు ముందుకొస్తున్నారు. పలువురు దాతలు మంగళవారం సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసి సీఎం సహాయనిధికి తమ విరాళాలను చెక్కుల రూపంలో అందించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రూ.కోటి, జేఎస్‌ఆర్ ఇన్‌ఫ్రా అధినేత జె శేఖర్ రెడ్డి రూ.కోటి, హైదరాబాద్ కిమ్స్ చైర్మన్ బొల్లినేని భాస్కరరావు రూ.కోటి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ద్వారా కైకలూరు నియోజకవర్గ మత్స్యకారుల కుటుంబాలు రూ.95 లక్షలు, ఎపీపీఎస్ఏ డెమొక్రటిక్ సభ్యులు రూ.82 లక్షలు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి రూ.40 లక్షలు, విజయవాడ కోఫుడ్స్ ప్రాసెసర్స్ ప్రయివేట్ లిమిటెడ్ నుంచి బీకే మూర్తి రూ.10 లక్షలు, సిటీ సిరి డిజిటల్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్, కేబుల్ టీవీ ఎంఎస్‌ఓలు రూ.15 లక్షలు, నెల్లూరు జిల్లా మత్స్యకారులు రూ.15 లక్షలు, ఎన్ నాగరాజేంద్ర రూ.5 లక్షలు, వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.4 లక్షలు, ఏపీ మెడ్‌టెక్ జోన్ రూ.3.63 లక్షలు, నూజివీడు సరస్వతి విద్యాపీఠం రూ.3.5 లక్షలు, కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.3 లక్షలు, శ్రీవిద్యా హైస్కూలు రూ.3 లక్షలు, జాస్తి శరత్ బాబు రూ.3 లక్షలు, ఉషోదయా పబ్లిక్ స్కూలు రూ.2.88 లక్షలు, హ్యాపీ వ్యాలీ స్కూల్ రూ.2 లక్షలు, శ్రీ శ్రీనివాసా ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.2.5 లక్షలు, శ్రీ నందిని ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.2 లక్షలు, తిరువూరు నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.2.55 లక్షలు విరాళాలు అందచేశారు. అలాగే, నెల్లూరు వరుణ్ ఆక్వా ఫీడ్స్ అండ్ కెమికల్ రూ.2.25లక్షలు, సీహెచ్ పద్మ రూ.2.25లక్షలు, సీఎస్‌ఆర్ ఆక్వా ఎంటర్‌ప్రైజెస్ రూ.2.25లక్షలు, కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.2.16లక్షలు, డీఎస్ ఆర్‌కే ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ సొసైటీ రూ.2 లక్షలు, వికాస్ పాలిటెక్నిక్ కాలేజీ రూ.2 లక్షలు, వేమూరు వెంకటలక్ష్మీ పూర్ణేశ్ రూ.2 లక్షలు, గోవిందన్ ఆక్వానీడ్స్ రూ.2.3 లక్షలు, శ్రీనిధి ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.2 లక్షలు, నారాయణ ఎడ్యుకేసైనల్ సొసైటీ రూ. 1.7లక్షలు, విద్యాలయ ఇంగ్లీషు మీడియం హైస్కూలు రూ.1.75 లక్షలు, విజ్ఞాన్ ఉమెన్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ రూ.1.7లక్షలు, ఏఎస్‌ఎం ఇంగ్లీషు మీడియం హైస్కూలు రూ.1.55 లక్షలు, ఏజీకే మూర్తి, ఏపీ లైవ్ రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ రూ.1.5 లక్షలు, తిరువూరు అన్స్ స్కూలు రూ.1.5 లక్షలు, శ్రీ సిద్ధార్థ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.1.5 లక్షలు, లక్ష్యా ఫౌండేషన్ రూ.1.25 లక్షలు, ఉయ్యూరు అమరవాణి ఇంగ్లీషు మీడియం అండ్ తెలుగు మీడియా హైస్కూల్, రూ.1.23లక్షలు, గౌతమీ ఇంగ్లీషు మీడియం స్కూలు రూ.1.20 లక్షలు, న్యూ లిటిల్ ఫ్లవర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.1.1 లక్షలు, శ్రీశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.1.9 లక్షలు, విద్యా వికాస్ పబ్లిక్ స్కూలు అసోసియేషన్ రూ.లక్ష 4 వేలు, విశాఖపట్నం శ్రీ సాయిమోక్ష షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్, 1.45 లక్షలు, విశ్వ శాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.లక్ష, మండపు ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.లక్ష, డి. మాల్యాద్రి రూ.లక్ష, కోనేరు జగదేశ్వరరావు రూ.లక్ష, ఏ రవిచంద్ర రూ.1.5 లక్షలు, వై. యానాదయ్య రూ.లక్ష, బి. శ్రీనివాసులు రూ.లక్ష, ఏ శ్రీనివాసులు రూ.లక్ష, వి తిరుపతి రూ.లక్ష ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు.




రూ. 40 లక్షల చెక్కును అందజేస్తున్న
చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి




రూ.82 లక్షల చెక్కును అందజేస్తున్న
APPSA డెమొక్రటిక్ సంస్థ సభ్యులు



రూ.10 లక్షల చెక్కును అందజేస్తున్న
కోఫుడ్స్ ప్రాసెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ బీ.కే. మూర్తి

# ఎదురుమొండి-గొల్లమంద రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు

## *నివేదిక ఇవ్వాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం*





అమరావతి (చైతన్యరథం): ఇటీవల భారీ వరదలతో ఛిద్రమైన కృష్ణా జిల్లా నాగాయ లంక మండలం ఎదురుమొండి -గొల్లమంద రోడ్డు పునర్ నిర్మాణానికి సంబంధించి రూ.13.45 కోట్ల అంచనా వ్యయంతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ ముందు ఉంచారు. ఈ రోడ్డు పరిస్థితిపై కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, పంచాయతీరాజ్ ఈఎన్‌సీ బాలునాయక్ వివరించారు. ఎదురుమొండి నుంచి గొల్లమంద వయా బ్రహ్మయ్యగారి మూల రోడ్డు కృష్ణానది వెంబడి ఉంటుందని, నది సముద్రంలో కలిసే ప్రాంతానికి దగ్గరలో ఉన్న రోడ్డు కావడంతో తుపాన్లు, వరదల సమయంలో బ్యాక్ వాటర్స్ రోడ్డును బలంగా తాకుతుంటాయని తెలిపారు. ఫలితంగా రోడ్డు దెబ్బతింటోందని, ఇటీవల భారీ వరదలకు 700 మీటర్ల మేర కోతకు గురైందని వివరించారు. ఈ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. రూ.4 కోట్లతో అంచనాతో నిధులు మంజూరై పనులు ప్రారంభ దశలో ఉండగా భారీ వరదల మూలంగా ధ్వంసమైనట్టు చెప్పారు. రోడ్డు మొత్తం తిరిగి నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కోతకు గురైన ప్రాంతంలో 700 మీటర్ల మేర తిరిగి ఆ పరిస్థితి రాకుండా తీరం వెంబడి ఆర్‌సీసీ పర్కు పైన్స్ వేసి ఆ తరవాత రోడ్డు నిర్మిస్తామని వివరించారు. ఈ విధంగా రోడ్డు నిర్మిస్తే భవిష్యత్తులో ఆ ప్రాంతంలో కోతకు గురై గండి పడకుండా నియంత్రించ వచ్చని తెలిపారు. తద్వారా 8 వేల ఎకరాలను, 12 వేల జనాభాను కాపాడవచ్చని తెలిపా రు. ఈ రోడ్డు పునర్నిర్మాణాన్ని ప్రాధాన్య అంశంగా తీసుకోవాలని పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. సవరించిన అంచనాలతో సత్వరమే నివేదిక పంపించాలని, వ్యయాన్ని ఏఐఐబీ గ్రాంట్ నుంచి తీసుకోవాలని ఈఎన్‌సీకి దిశానిర్దేశం చేశారు. ఏటిమోగ నుంచి ఎదురు మొండి, అక్కడి దీవిలోని ఇతర పల్లెలకు ప్రజల రాకపోకల సౌకర్యం కోసం మెరుగైన ఫంట్లు అందించడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా సాయం పొందే విష యమై జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసుకోవాలని తన కార్యాలయ అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఫంట్ల సామర్థ్యం, తీసుకుంటున్న భద్రతా చర్యలు, వాటి అమలుపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఏటిమోగ నుంచి ఎదురుమొండి వరకు వంతెన నిర్మాణం ఆవశ్యకతను రోడ్లు భవనాల శాఖకు తెలియజేయాలని పవన్ నిర్ణయించారు.

# కల్తీ నెయ్యిపై బుకాయింపులు...

# జగన్‌రెడ్డి.. నీలిమీడియా వక్రభాష్యాలు

కలియుగ దైవంగా భావించే తిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీకి ఒడి గట్టిన హిందువుల మనోభావాలతో ఆడుకున్న జగన్‌రెడ్డి చేసిన పాపాలను కప్పిపుచ్చుకుం టూ నీలిమీడియా వేదికగా వక్రభాష్యాలకు చెబుతున్నారు. లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ అయినట్లు ల్యాబ్ రిపోర్టు తేటతెల్లం అయినా అనుకూల, కుటుంబ నీలి మీడియాలో విషప్రచారానికి తెరలేపారు. దేవుడిని అడ్డుపెట్టుకుని సీఎం చంద్రబాబు కుట్ర పూరిత రాజకీయాలు చేస్తున్నారని విషప్రచారం చేయిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. భక్తుల ఛీత్కారాలను ఎదుర్కొంటున్న జగన్‌రెడ్డి, ఆ పార్టీ నేతలు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఈ అపవిత్ర ఘటనను కూటమి ప్రభుత్వానికి అపాదించే ప్రయత్నాల్లో భాగంగా అసత్య కథనాలను వండి వార్చుతున్నారు. జగన్‌రెడ్డి ఎన్ని వేషాలు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో కూడా లేరన్నది వాస్తవం.

**కమీషన్ల కక్కుర్తి..కల్తీ బాగోతం బట్టబయలు**

50 ఏళ్లుగా శ్రీవారి ప్రసాదం తయారీకి కర్ణాటకకు చెందిన నందిని నెయ్యి సరఫరా చేస్తు వచ్చింది. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేసి కొత్త టెండర్లను ఆహ్వానించింది. ఢిల్లీకి చెందిన ఏఆర్ సంస్థ, తమిళనాడుకు చెందిన ప్రీమియర్ సంస్థ తక్కువ కోట్ చేసి దక్కించుకున్నాయి. నాణ్యమైన ఆవు నెయ్యి ధర కిలో రూ.1000కి పైనే ఉంది. వైసీపీ అధికారంలో నెయ్యి సరఫరాకు టెండరు పిలిచి కిలో రూ.320 చొప్పున సరఫరా చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కిలో రూ.320 లకే నెయ్యి సరఫరా చేస్తే నాణ్యత ఎలా ఉంటుందనే కనీస ఆలోచన లేకుండా కమీషన్లకు కక్కుర్తిపడి ధర్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి కల్తీ నెయ్యి పాపకార్యానికి ఒడిగట్టారు. ఈ ధరకు నాణ్యమైన ఆవు నెయ్యి సరఫరా చేసేవారు ప్రపంచంలో ఎవరైనా ఉన్నారా? అధికా రంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం జూలై 12న లడ్డూ పోటు కోసం వినియోగిస్తున్న నెయ్యి శాంపిల్స్ సేకరించి పరీక్షలు నిమిత్తం ల్యాబ్‌కు పంపించగా కల్తీ బాగోతం బట్టబయలైంది. ఈ విషయాన్నే సీఎం చంద్రబాబు మీడియా సాక్షిగా వెల్లడించడంతో జగన్‌రెడ్డి అండ్ కో వెన్నులో వణుకు మొదలైంది.

**నెయ్యిలో నాణ్యత లేదనేది తేటతెల్లం**

వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో గొడ్డు మాంసం నుంచి తీసిన నూనె వాడతారా? ఇంత అపచారమా? అంటూ దేశవ్యాప్తంగా భక్తులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. లడ్డూ తయారీకి సరఫరా చేసే నెయ్యిని ఎన్‌డీడీబీ కాఫ్ ల్యాబ్‌లో 52 అంశాల్లో పరీక్షించారు. నెయ్యికి 95.62 నుంచి 104.32 మధ్య ఎస్ వాల్యూ ఉండాలనేది ప్రామాణికం. కానీ 19.72 మాత్రమే వచ్చింది. మరో శాంపిల్ పరీక్షించగా 20.32 మాత్రమే ఉంది. నెయ్యిలో సోయా, మైదా, కోకోనట్, చేప నూనె తదితర పదార్థాలను కలిపినట్లు తేలింది. ఈక్వేషన్ 3లో పామోలిన్, బీఫ్ టాలో (గొడ్డు మాంసంలో వచ్చే పదార్థం) ఉందని గుర్తించారు. ఈక్వేషన్ 4లో యానిమల్ ఫ్యాట్ కలిపారని తేలింది. అయితే అది ఏ జంతువులదో తెలియదు.

**నాటి అనుమానాలు.. నేడు నిజం**

వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే శ్రీవారి లడ్డూ ప్రసాదం వాసన వస్తుందని, నాణ్యత లేదని భక్తులు అనుమానం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కార్యనిర్వహ ణాధికారి ముఖ్యమంత్రి దృష్టికి ఎన్నో సందర్భాల్లో ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఫోన్ ఇన్ కార్యక్రమంలోనూ ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుకోలేదు. జగన్, ఆయన బంధువులు దేవుడిని నమ్మరు.. వారికి వెంకటేశ్వర స్వామిపై నమ్మకం లేదని అప్పుడే చాలామంది చెప్పారు.. ఈరోజు అదే నిజమైంది. ప్రజలను లూటీ చేసి జైళ్లలో పెట్టింది చాలక కలియుగ దైవం గోవిందుడికి వాడే నెయ్యిలోనూ మోసం చేస్తారా? అంటూ భక్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అప్పుడు టీటీడీ చైర్మన్లుగా పనిచేసిన వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవోగా వ్యవహరించిన ధర్మారెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి లడ్డూల తయారీకి నాసిరకం నెయ్యి సరఫరాకు అనుమతించడం సిగ్గుచేటు. శ్రీవార లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని ఉపయోగిస్తున్నారంటూ ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చినా... సీఎం చం ద్రబాబు ఆధారాలతో బయటపెట్టినా నీలి మీడియా మాత్రం దానిపై విషప్రచారానికి పూను కుంది. చంద్రబాబు వ్యాఖ్యలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు నిప్పులు చెరుగుతున్నా రని.. ఎన్‌డీడీబీ పరీక్ష నివేదికను వక్రీకరించబోయి టీడీపీ అడ్డంగా దొరికిపోయిందంటూ వక్ర భాష్యాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించే కుట్రకు తెరలేపింది.

**ఫలితాల నివేదిక వివరాలివి**

| ఈక్వేషన్ సంఖ్య | ఉన్న ఎస్ విలువ | ఉండాల్సిన ఎస్ విలువ | ఈ కొవ్వులు కలిసుంటాయని అనుమానం |
|---|---|---|---|
| 1 | 87.61 | 98.05 నుంచి 101.95 | సోయాబీన్, సన్ ఫ్లవర్, ఆలివ్, ఫిష్ ఆయిల్, అవాలు, అవిసెలు, పత్తి గింజలు, జొన్న రవ్వ |
| 2 | 106.90 | 99.42 నుంచి 100.58 | కొబ్బరి, పామ్ కెర్నెల్ ఫ్యాట్ |
| 3 | 23.22 | 95.90 నుంచి 104.10 | పామాయిల్, గొడ్డు కొవ్వు |
| 4 | 116.09 | 97.96 నుంచి 102.04 | పందికొవ్వు |
| 5 | 20.32 | 95.68 నుంచి 104.32 | నెయ్యి నాణ్యతకు ప్రామాణికం |

**సీబీఐ విచారణ కోరకపోవడం దేనికి సంకేతం**

శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీని కూటమికి అంటగట్టే ప్రయత్నంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీకి జగన్‌రెడ్డి లేఖ రాశారు. "టీటీడీ బోర్డులో బీజేపీ వాళ్లే ఎక్కువమంది ఉన్నా రు.. వారంతా కేంద్రమంత్రులు సిఫారసు చేసిన వారే.. వారికి నెయ్యి, సరుకుల కొనుగోళ్లపై పూర్తి అవగాహన ఉంది. మా ప్రభుత్వంలోనే కొన్ని సార్లు నాణ్యత లోపించిన వాటిని తిప్పి పంపించాం. ఆ నెయ్యితో లడ్డూల తయారీ జరగలేదు. బాధ్యత గల స్థానంలో ఉంటూ చంద్రబాబు బాధ్యతారహిత్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో శ్రీవారి లడ్డూ ప్రసా దంపై భక్తుల్లో సందేహాలు నెలకొన్నాయి. దేశం



మొత్తం మిమ్మల్నే చూస్తోంది. భక్తులలో విశ్వాసం పునరుద్ధరించండి" అంటూ ఆ లేఖలో కోరడం సర్వత్రా విస్మయం కలిగిస్తోంది. దొంగే.. దొంగ దొంగ అన్న చందంగా ఉంది ఆయన తీరు. చేసిన తప్పును కప్పిపుచ్చుకుంటూ చంద్రబాబుపై బురదజల్లడమే పనిగా లేఖ రాశారే తప్ప సీబీఐ లేదా న్యాయవిచారణ కోర దామన్న ఆలోచన ఆయనలో లేకపోవడంలోనే అయన చేసిన తప్పును కప్పిపుచ్చుకుంటు న్నారన్న విషయం స్పష్టమవుతోంది.

**వైవీ కొత్త పల్లవి.. నీలిమీడియాకు ఆ దమ్ముందా?**

తాము ఏ తప్పు చేయలేదంటూ బుకాయిస్తూ న్యాయస్థానం వరకైనా వెళతామంటూ బీరాలు పలికిన టీటీడీ మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తీరా విజిలెన్స్ అధికారుల ప్రశ్నలతో భిన్న వాదనలు వినిపించడం విశేషం. టీటీడీ వ్యవహారంలో విజిలెన్స్ విచారణకు చట్టబద్ధత లేదంటూ కొత్త పల్లవి ఎత్తుకున్నారు. జగన్‌రెడ్డి నీలి మీడియా సైతం అసత్య కథనాలు వండి వార్చుతూ విషప్రచారం చేస్తున్నారు. వెంకన్న ప్రసాదాన్నే అవమానించే దుర్మార్గానికి తెగబ డ్డారని చంద్రబాబుపై చేస్తున్న ప్రచారాన్ని నిరూపించే దమ్ము ఆ నీలి మీడియాకు ఉందా? ల్యాబ్ రిపోర్టులు ఎందుకు తేడా వచ్చాయో చెప్పే ధైర్యం ఉందా? చేసిన తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఎంతకైనా దిగజారుతారా? ఏపీ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని నిస్సిగ్గుగా ప్రచారం చేయడం సిగ్గుచేటు. అదే అమలు జరిగితే వైసీపీలా కక్షపూరిత రాజ కీయాలకు తెగబడేది కదా? గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో తిరుమల పవిత్రతను దిగజార్చే నీచకార్యాలు చాలానే ఉన్నాయంటూ మాట్లాడిన మీరు వాటిని నిరూపించగలరా?

**పరివర్తన... ప్రాయశ్చిత్తం లేదు**

తప్పు ఎవరూ చేసినా ఆ పాపం మనకు తగలకుండా ఉండేందుకు ప్రాయశ్చిత్తం చేసు కుందాం. ప్రపంచంలోని శ్రీవారి భక్తులంతా తలస్నానాలు చేసి పసుపు నీళ్ల చల్లుకుని ఆ దేవుడి ముందు దీపారాధన చేద్దాం. చేసిన పాపాలను ఒప్పుకుని ప్రాయశ్చిత్తం చేసుకోవడం కన్నా శిక్ష మరొకటి ఉండదు. జగన్‌రెడ్డి అండ్ కోకు దేవుడంటే భయం లేదు..నమ్మకం లేదు..భక్తి లేదు. అందుకే తప్పు చేసి మరీ దేవుడి ఎదుట ప్రమాణాలంటూ భక్తులను వం చించే యత్నం చేస్తున్నారు.

**- సాయికల్యాణ్, అనలిస్ట్**

# సీఐటీయూకి బుద్ధిచెపుతాం

- **వరద సాయానికి అడ్డుపడటం తగదు**
- **అంగన్‌వాడీలను నియంత్రించడానికి మీరెవరు?**
- **డబ్బు కోసం వారిని ఏటీఎంలుగా వాడుకుంటున్నారు**
- **అంగన్‌వాడీ, డ్వాక్రా సంఘాల కన్వీనర్ ఆచంట సునీత**
- **సీఐటీయూ నేతల నియంతృత్వ ధోరణిపై ధ్వజం**




మంగళగిరి (చైతన్యరథం): వరద బాధితులకు సాయంగా సీఎం సహాయనిధికి అంగన్‌వాడీ, డ్వాక్రా సంఘాలు విరాళివ్వకుండా సీఐటీయు నేతలు అడ్డుపడటంపై అంగన్‌వాడీ, డ్వాక్రా సంఘాల కన్వీనర్ అచంట సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐటీయూ నేతలు నియంతృత్వ ధోరణితో వెళ్తున్నారని, అలాంటి వారిని అంగన్‌వాడీలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అరాచక పాలననుంచి విముక్తి పొంది ఏపీలో మంచి పాలన ఏర్పాటు చేసుకున్నామని, చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా గతంలో ఇచ్చిన హామీలను అమలుచేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కష్టాలు సీఐటీయూ నేతల కళ్లకు కనిపించడం లేదని ధ్వజమెత్తారు. డబ్బులు దండుకోవడానికి అంగన్ వాడీలను ఏటీఎంలుగా వాడుకుంటూ.. పరాన్న జీవుల్లా బతుకుతున్న సీఐటీయూ నేతల మాటలు వినొద్దని సునీత పిలుపునిచ్చారు. టీడీపీ పాలనలోనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అవుతాయని, అంగన్‌వాడీల సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.10 లక్షల మంది అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పనిచేస్తున్నారని, గత ప్రభుత్వంలో ఏరోజు 1న జీతం తీసుకోనివారు.. నేడు కూటమి పాలనలో జీతం అందుకుంటూ సంతోషంగా ఉన్నారన్నారు. అంగన్‌వాడీలు చిన్న ఉద్యోగులని, సెంటర్‌కు రూ.100 మాత్రమే ఇవ్వగలరని సీఐటీయూ నేతలు చెప్పడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. సీఐటీ యూ నాయకులు బిల్డింగ్ ఫండ్, మెంబర్ షిప్, మహాసభలని దండుకుంటారు కానీ, వరద బాధితులకు ఇచ్చే రూ.300 భారమనడం సిగ్గుచేటని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లో తుఫాన్ వచ్చినప్పుడు ఒక్కో జిల్లాకు ఐదు లక్షలు వసూలు చేసి ఇచ్చిన ఉదంతాలు మర్చి పోయి.. సీఎం సహాయనిధికి ఇచ్చే ఫండ్‌పై రాజకీయం చేయడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు.

**టీడీపీ పాలనలోనే అంగన్‌వాడీలకు జీతం పెరిగింది**

గద్దం అనంతలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ పాలనలోనే అంగన్‌వాడీలకు జీతం పెరిగిందని, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేది చంద్రబాబేనన్నారు. సీఐటీయూ నేతలు ఉనికి కోల్పోతామని కుయుక్తులు పన్నుతున్నారని, అన్ని సంఘాలు కలిసి ఒక్కరోజు జీతం ఇస్తామని మాట్లాడుకుంటే సీఐటీయూ నేతలు కొర్రీలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. 42 రోజులు సమ్మె చేసినప్పుడు ఒక్కో సెంటర్ నుంచి రూ.800 చొప్పున లక్షలు వసూలు చేసిన నేతలే.. సమ్మెకాలంలో 12మంది అంగన్‌వాడీలు చనిపోతే వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోగా కన్నెత్తి కూడా చూడలేదన్నారు. అంగన్‌వాడీల అభివృద్ధి, సంక్షేమం సీఐటీయూ నేతలకు పట్టదని అనంతలక్ష్మి ధ్వజమెత్తారు. పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం చంద్రబాబు చేసిన కృషి అమోఘమని ప్రశంసించారు. నాడు అంగన్వాడీలకు కనీస వేతనం కావాలని డిమాండ్ చేస్తే రూ.4,200 నుంచి రూ.10,500లకు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గత ఐదేళ్లలో సీఐటీయూ నేతలు ఒక్కసారైనా జగన్‌రెడ్డిని కలిశారా? అంగన్వాడీల సంక్షేమం కోసం గత ప్రభుత్వంలో ఏనాడైనా ప్రశ్నించారా? అని మహిళా నేతలు నిలదీశారు. వ్యతిరేక విధానాలతో నడిస్తే ప్రతి ప్రాజెక్ట్‌లో మేము అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి.. మీరు చేసే దోపిడీలకు తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

# మైనార్టీలకు స్వర్ణయుగం చంద్రన్న పాలన



టీడీపీ హయాంలో 2014-19 మధ్య చంద్రబాబు మైనార్టీల సంక్షేమం కోసం పెద్దఎత్తున నిధులను కేటాయించి వివిధ పథకాలను అమలు చేశారు. ఆయన పాలన మైనార్టీలకు స్వర్ణయుగంగా మారింది. ఆ తర్వాత ఎన్నికల్లో నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని ప్రగల్భాలు పలికి వారి ఓట్లతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన జగన్‌రెడ్డి ఆ తర్వాత అన్ని వర్గాలను మోసగించారు. నా నా అంటూనే వెన్నుపోటు పొడవడం ఆయనకున్న ప్రత్యేక లక్షణం. మరీ ముఖ్యంగా మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించారు.

**జగన్‌రెడ్డి పాలనలో పథకాల రద్దు..మైనార్టీల ఊచకోత**

దాడులు, హత్యాచారాలు, హత్యలతో అరాచకాలకు తెరతీశాడు. ముస్లిం ఆడబిడ్డలకు రక్షణ కరువైంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో దాదాపు 50కి పైగా దాడులు జరగ్గా 8 మంది హత్యకు గురయ్యారు. చిత్తూరు జిల్లా పలమనేరులో పదవ తరగతి చదువుతున్న మిస్బా ఆత్మహత్య, వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం మానసిక క్షోభను అనుభవించి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లను ఇప్పటికీ ఎవరూ మరువలేదు. ఇటువంటి ఘటనలు కోకొల్లలు. అంతేకాక మైనార్టీల సంక్షేమాన్ని అటకెక్కించారు. మసీదులు, స్మశాన వాటికల అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి న వక్ఫ్ బోర్డు నిధులనూ వాడుకున్నారు. మైనార్టీ కార్పొరేషన్‌కు నిధులను కేటాయించలేదు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే హజ్ యాత్రకు టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన రాయితీ లను కూడా రద్దు చేసింది. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి రూ.60 వేలు, మిగతా వారికి రూ.30 వేలు హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పి విస్మరించారు. ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లడానికి అంతకుముందు హైదరాబాద్‌లో విమానం ఎక్కేవారు. వైసీపీ ప్రచార యావతో విజయవాడ నుంచి విమానం అందుబాటులోకి తెచ్చింది. అయితే దీని వల్ల ఒక్కో యాత్రికుడిపై రూ.90 వేల అదనపు భారం పడింది. ఒక్క పైసా కూడా ప్రభు త్వం భరించలేదు.

**మైనార్టీలకు అండగా టీడీపీ**

పేదింట ఆడపిల్లల పెళ్లి ఆ కుటుంబానికి భారం కాకుండా ఉండేలా ఆర్థిక సాయం అందించేలా పెళ్లి కానుక పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. 2015 ఏప్రిల్ 29న జీవో నెం.67 జారీ చేసి దుల్హన్ పేరుతో ముస్లిం మైనార్టీ వధువులకు రూ.50 వేలు సింగిల్ డెస్క్ విధానంలో అందజేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పెళ్లి కానుక మొత్తాన్ని రూ.లక్షకు పెంచుతూ పథకం పేరును వైఎస్‌ఆర్ పెళ్లి కానుకగా మార్చుతూ 19.09. 2019న జీవో నెం.105 జారీ చేశారు. ఈ పథకాన్ని అమలు చేయకపోగా దాన్ని కేవలం జీవోకే పరిమితం చేశారు. దానివల్ల 10 శాతం మందికి కూడా లబ్ధి చేకూరలేదు. టీడీపీ నాలుగేళ్లలోనే 40,302 మంది ముస్లిం యువతకు రూ.201 కోట్ల సాయాన్ని అందించిం ది. రంజాన్ ఆనందంగా జరుపుకోవాలని సంకల్పించి రంజాన్ తోఫా పేరుతో కానుక అందజేసేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక దానిని తీసేసింది. రంజాన్ మాసం రాక ముందే మసీదుల మరమ్మతులు, రంగులు, ఎలక్ట్రికల్ తదితర పనుల కోసం నిధులు విడుదల చేయించారు. గ్రామాల్లోని మసీదులకు రూ.15 వేలు, పట్టణాల్లోని మసీదులకు రూ.25 వేలు మంజూరు చేశారు. జగన్‌రెడ్డి ఈ సాయానికి తిలోదకాలిచ్చారు. గత ప్రభుత్వంలో చిరు వ్యాపారులకు ఉపాధి కోసం రూ.లక్ష సబ్సిడీతో రూ.3 లక్షల రుణం అందజేసేవారు. టీడీపీ హయాంలో దుకాన్ మకాన్ అనే మంచి పథకాన్ని అమలు చేసేవాళ్లు. ఈ స్కీంలో ఇల్లు కట్టుకుని అక్కడే మటన్, చికెన్ తదితర దుకాణం ఏర్పాటు చేసుకుని జీవనం సాఫీగా సాగించడానికి 100 శాతం సబ్సిడీతో రుణం అందేది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు తత్కాల్ పథకం కింద వక్ఫ్‌బోర్డు నుంచి రూ.10 వేలు ఇచ్చేవారు. వితంతువులకు రూ.10 వేలు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేది. విదేశీ విద్యకు ముస్లిం మైనారి టీలకు రూ.15 లక్షల సహాయం చేసేవారు. ఈ సొమ్మును రెండు వాయిదాల కింద ఇచ్చే వాళ్లు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వాటిని రద్దు చేసింది. ఇమామ్‌లను, మౌజన్లను ఆర్థికంగా ఆదుకోవాలనే తలంపుతో టీడీపీ ప్రభుత్వం ప్రతినెలా గౌరవ భృతిని ప్రవేశపెట్టింది. ఇమామ్‌కు రూ.5 వేలు, మౌజన్ కు రూ.3 వేలు క్రమం తప్పకుండా గౌరవ భృతి అందజేసింది. అయితే జగన్‌రెడ్డి ఇమామ్, మౌజన్లకు రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తా మంటూ అధికారంలోకి వచ్చాక విస్మరించారు. ముస్లింలు ఎన్ని వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదు.

**కూటమి ప్రభుత్వంలో పథకాల పునరుద్ధరణకు చర్యలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీల సంక్షేమంపై టీడీపీ సోమవారం సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు 2014-19 మధ్య గత తెదేపా ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలు, తాజాగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు సంబంధించిన పథకాలను ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా రూపకల్పన చేయాలని అధికారులకు సూచించారు. మసీదుల నిర్వహణకు రూ.5 వేలు, హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించే కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టాలని ఆదేశించారు. నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. వైకాపా ప్రభుత్వం నిలిపేసిన కడపలోని హజ్ హౌస్‌ను వెంటనే పూర్తి చేయాలని నిర్ణయించారు. విజ యవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి సంబంధించి ప్రణాళికను రూపొందించాలని, తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుందామని ప్రకటించారు. అంతేకాకుండా రూ.35 కోట్ల చొప్పున వ్యయంతో ఏఐ, డేటా సైన్స్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటుకు నిర్ణయం తీసుకు న్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన హజ్ హౌస్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. 2014-2019 సమయంలో టీడీపీ ప్రభుత్వం కడపలో హజ్ హౌస్ కోసం రూ.24 కోట్లు మంజూరు చేసిందని.. ఆ పనులు 80 శాతం మేర పూర్త య్యాయని అధికారులు చెప్పారు. మిగిలిన పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయా లని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మసీదుల నిర్వహణకు రూ.5 వేలు, అర్హత ఉన్న ఇమా మ్‌లను ఖాజీలుగా నియమించాలని చంద్రబాబు ఆదేశించారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా అందించే పథకాలపై ఫోకస్ పెట్టాలని.. రూ.5 లక్షలు, రూ.10 లక్షలు రాయితీ రుణాలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మైనార్టీలు ఎంఎస్‌ఎంఈలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వక్ఫ్ భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని...ఆ భూముల అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని మైనారిటీల సంక్షే మానికే వినియోగించాలని ఆదేశించారు. అభివృద్ధి చేసిన భూముల్లో ఆ వర్గానికి చెందిన వారే భాగస్వాములుగా ఉండేలా చూడాలని.. మత కార్యక్రమాల్లో ప్రభుత్వ శాఖలు అనవస ర జోక్యం చేసుకోవద్దని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలకు శ్మశాన వాటికలు, ఈద్గాలు, ఇతర వాటికి స్థలాల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మైనార్టీల సంక్షేమ కార్యక్రమాలు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవడంతో ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- పూజిత, అనలిస్ట్

## బాలుడి దుస్థితిపై స్పందించిన సీఎం చంద్రబాబు

***రూ.10 లక్షలు మంజూరు చేస్తూ ఆదేశాలు***



విజయవాడ (చైతన్య రథం): వరదల కారణంగా కాలు కోల్పోయి ఆసుపత్రి లో చికిత్స పొం దుతున్న బాలుడి వైద్యానికి సీఎం చంద్రబాబు రూ.10 లక్షలు మంజూరు చేస్తూ ఆదేశాలి చ్చారు. జగ్గయ్యపేట పట్టణం ఆర్టీసీ కాలనీలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా బాలుడు కొత్తా భవదీప్ (12) కాలు పూర్తిగా తొలగించారు. అయితే మరో కాలికి ఇన్ఫెక్షన్ సోకడంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని కుటుంబసభ్యుల దుస్థితిపై సామాజిక మాధ్యమాలు, పత్రికల్లో కథనాలు వచ్చాయి. సోమవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్‌కు అవసర మైన పేపర్లను అక్కడికక్కడే పూర్తి చేసి సీఎంవో కార్యాలయానికి పంపించారు. దాంతో సీఎం చంద్రబాబు స్పందించి రూ.10 లక్షలు మం జూరు చేశారు.

## నెమ్మదించిన పెద్దవాగు

***ప్రమాదం లేదంటూ హోంమంత్రికి సమాచారం***



అమరావతి (చైతన్యరథం): విజయవాడలో పెద్దవాగు పొంగుతుందన్న సమాచారంతో హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత అలెర్టయ్యారు. రైతులు, విద్యార్థులు చిక్కుకున్నారన్న కథనాల్లోని వాస్తవాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయమే పెద్దవాగు పొంగు తోందంటూ పెద్దఎత్తున కథనాలు రావడంతో.. విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి హోంమంత్రి అనిత అప్రమత్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనతో ఫోన్‌లో మాట్లాడి తాజా పరిస్థితిని వాకబు చేశారు. ప్రస్తుతం పెద్దవాగు సాధారణ స్థితికి చేరిందని, సామాన్య ప్రజానీకానికి ఏ కష్టం కలగలేదని కలెక్టర్ సృజన.. హోంమంత్రి అనితకు సమాచారమిచ్చారు. వికాస్ కాలేజీకి చెందిన విద్యార్థులు ఈ రాత్రికి వాగును దాటకుండా హాస్టల్లో గడిపేలా ముందు జాగ్రత చర్యలు తీసుకున్నామని మంత్రి అనితకు కలెక్టర్ సమాచారమిచ్చారు.

## కల్తీ నెయ్యి ప్రకంపనలు.. జగన్‌రెడ్డి బొంకు రాజకీయం



రావి రాధాకృష్ణమూర్తి,
గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు

కల్తీ నెయ్యి దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన వేళ...హిందువుల మనోభావాలను దెబ్బతీసి వేంకటేశ్వరస్వామి భక్తుల ఆగ్రహావేశాలకు గురై ఛీకొట్టించుకున్న జగన్‌రెడ్డి చేసిన పాపా లను కప్పిపుచ్చుకునే ధోరణిలోనే వ్యవహరిస్తుండటం సిగ్గుచేటు. ఆయన గత పాలనలో చేసిన పాపాలు జనం మరిచిపోలేదు. సంక్రాంతి సంబరాలకు ఆయన ఇంటి దగ్గర టీటీడీ గుడి సెట్ వేసుకున్న విషయం ఇప్పటికీ గుర్తుంది..వేంకటేశ్వరస్వామిపై ఏ మాత్రం భక్తి ఉందో ఆ ఘటనే చెబుతోంది. కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రధాని మోదీకి దమ్ముంటే ఆయన లేఖ రాయగలరా? ఒకరిని అన్నిసార్లూ మోసం చేయచ్చేమో..కానీ అందరినీ అన్నిసార్లూ మోసం చేయలేమని గుర్తుపెట్టుకో. నీ పాపాలు పండే రోజు వచ్చింది. మేము వదిలిన కలియుగ దైవం వెంకన్న స్వామి నిన్ను వదలడు. మేము నిరాధార ఆరోపణలు చేయం.. వ్యక్తిగత విమర్శలూ చేయం. కానీ తప్పుచేసిన ఏ ఒక్కడినీ వదిలిపెట్టం. ప్రతిఒక్కరికీ న్యాయం చేసి ప్రజా రంజకంగా పాలన అందించడానికి కంకణబద్ధులమై ఉన్నాం. అదే చెప్పి ప్రజల వద్దకు వెళ్లాం. అందుకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి తిరుగులేని అధికారం కట్టబెట్టి మిమ్మల్ని మూలన కూర్చోపెట్టారు. ప్రజల ఆశలు నెరవేర్చడమే మా ఆశయం. ఇవాళ తిరుమలలో మీ హయాంలో మీరు చేసిన అపవిత్రపు అకృత్యాలు బయటకు వస్తుంటే ఇంకా సిగ్గు లేకుండా కూటమిపై విమర్శలు చేస్తున్నారు. మీ కాసుల కక్కుర్తితో తిరుమల పవిత్రతకు కళంకం తెచ్చారు. దేశవిదేశాలలో ఉన్న హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిన మీకు పుట్టగతులు ఉంటాయా?

వైసీపీ హయాంలో తిరుమల లడ్డుల నాణ్యతా లోపం మీద కేంద్ర సంస్థ ల్యాబ్ రిపోర్ట్ మీ ముందు పెట్టాము. అయినా టీడీపీ హయాంలో ఇచ్చిన కంపెనీకే మేము టెండర్ ఇచ్చా మని వైసీపీ పచ్చి అబద్ధాలు చెబుతోంది. 2021 మార్చి వరకు టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా అయ్యేది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో ఎల్ 3గా నిలిచింది. అయినా కూడా ఎల్ 1, ఎల్ 2 అనుమతితో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ తిరుమలకు అవసరమైన నెయ్యిలో కేవలం 20 శాతం సరఫరా చేసింది. ప్రీమియర్ ఎల్ 1గా, ఎల్ 2గా ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసేందుకు అర్హత పొందగా కిలో నెయ్యి రూ.424 ప్రకారం టీటీడీకి సరఫరా చేసేలా వైసీపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఈ ధరకు తమకు గిట్టుబాటు కాదంటూ కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. చాలాకాలం నుంచి మేము టీటీడీకి నెయ్యి సరఫరా చెయ్యలేదని నందిని చైర్మనే స్వయంగా చెప్పారు. దేశంలో పేరుగాంచిన నందిని ఆగ్రో ఎప్పటినుంచో టీటీడీకి నెయ్యి సరఫరా చేసేది. తక్కువ ధరకు అడుగుతున్నారు.. నాణ్యత విషయంలో మేము రాజీపడలేమని కనీసం తమను టెండర్లలో కూడా పాల్గొన నివ్వకుండా వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టిందని వారే స్పష్టం చేశారు. 2020 డిసెంబరు నుంచి లడ్డు నాణ్యత బాగోలేదు. ఇంతకు మునుపులాగా రుచి లేదు. అదో రకమైన వాసన వస్తోందని భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ ధర్మ ప్రచారకులు రాధా మనోహర్‌దాస్ స్వయంగా లడ్డు నాణ్యత మీద ప్రశ్నించారు. ప్రీమియం సంస్థ టీడీపీ హయాంలోనే ఉంటే ఎంతకు టెండర్ వేశారో సమాధానం చెప్పండి? 2019 తరువాత తక్కువ నాణ్యతతో సరఫరా చేస్తుంటే మీరు ఎందుకు ఊరుకున్నారు?

కరోనా తరువాత అన్ని నిత్యావసర రేట్లు అమాంతం మూడింతలు పెరిగాయి. కానీ నెయ్యి రేటు మాత్రం 2018-2021 మధ్యన రేట్లు పెరగకపోగా తగ్గింది. దీని వెనుక ఉన్న మతలబు ఏంటి? దేశంలో ఎక్కడైనా రూ.320కి ఆవు నెయ్యి దొరుకుతోందా? మీ తాడేపల్లి పాలెస్‌లో ఏమేనా స్వయంగా తయారు చేస్తున్నారా? "రివర్స్" అంటూ నాణ్యతా ప్రమాణా లు పాటించని కంపెనీల కాసులకు కక్కుర్తిపడి భక్తుల మనోభావాలతో ఆడుకున్నావు. మీ పాలనలో లడ్డు ప్రసాదం, అన్న ప్రసాదం బాగా లేదని భక్తులు ఆరోపించటం, సోషల్ మీడియాలో అన్న ప్రసాదం ఎలా ఉందో వీడియోలు కూడా బయటకు వచ్చాయి. కూటమి ప్రభుత్వం తిరుమల ప్రక్షాళన దిశగా చేపట్టిన చర్యలతో భక్తుల తాకిడి పెరిగింది. పింక్ డైమండ్ అన్నావు..నిరూపించలేకపోయావు.
జగన్మోహన్‌రెడ్డికి అసలు హిందూ మతం మీద గౌరవం లేదు... గుడిలోకి చెప్పులు వేసుకువెళ్లిన హీన చరిత్ర అతనిది. తిరుమల మొత్తం రేట్లు పెంచేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం లేకుండా చేశారు.

# కలియుగ దైవాన్ని మోసం చేసేవారు కాలగర్భంలో కలసిపోతారు

**◆వేల్పూరులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**

వినుకొండ (చైతన్యరథం): కలియుగ దైవాన్ని మోసం చేసేవారు ఎవరైనా కాలగర్భంలో కలసి పోవడం ఖాయమని వైసీపీని, జగన్‌ను ఉద్దేశించి టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఇప్పటికే దేవుడు, ప్రజలు వారిని శిక్షించారని, ఇప్పటికీ బుద్ధి మారకపోతే మట్టిగొట్టుకుపోవడం ఖాయమన్నారు. శావల్యాపురం మండలం వేల్పూరులో మంగళవారం ఇంది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, కలెక్టర్ పి.అరుణ్‌బాబు, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో 100మంచి పనులు చేసిందని ప్రజలకు తెలియజెప్పడం తమ బాధ్యత, కర్తవ్యమన్నా రు. మన రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేయాలని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2017 నాటికి వందేళ్లు పూర్తవుతాయని, అప్పటికల్లా స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని, ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని, ప్రతీ కుటుంబంలో ఉద్యోగం ఉండాలని, ఆర్థిక ప్రగతిలో నెంబర్ వన్‌గా ఉండాలని, అన్ని విధాల మంచి సమతుల్య వాతావరణం ఉండాలని, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి, ప్రతి కుటుంబం ఆర్థిక ప్రగతి



సాధించే దిశగా సీఎం చంద్రబాబు రూపకల్పన చేశారన్నారు. ఇందులో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని, మన రాష్ట్రం బాగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు ఆశయం నెరవేరాలని, 2047 నాటికల్లా ప్రతి కుటుంబం ఆర్థిక ప్రగతి సాధించి సంతోషంగా ఉండాలని, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ ఉండాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 సాకారం కోసం ప్రభుత్వం ఒక క్యూఆర్ కోడ్ తెచ్చిందని, దాన్ని స్కాన్ చేసుకొని ప్రతిఒక్కరూ సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. గొప్ప గొప్ప ఆలోచనలను అందించాలని, అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. మీరిచ్చే విలువైన సూచనలు, సలహాలు సీఎం చంద్రబాబుకు చేరతాయని, ఏపీని మరింతగా ఎలా అభివృద్ధి చేయాలి, సమస్యలు ఏం ఉన్నాయో తెలుసుకుని వాటిని ఎలా అధిగమించాలో ప్రణాళిక రూపొందిస్తారని తెలిపారు.

ముంబయి నటి కేసులో ఐపీఎస్‌లతో పాటు వాళ్లతో అలా చేయించిన వాళ్లను వదిలి పెట్టకూడదని, పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా తాతా, విశాల్ గున్నిలను ఆడించిన సూత్రధారి ఎవరో తేల్చాలని జీవీ ఆంజనేయులు కోరారు. జగన్, అతడి నెంబర్-2 కనుసన్నల్లోనే ముంబయి నటి అక్రమ అరెస్టు, వేధింపులు జరిగాయని అన్నారు. ఒకవైపు దిశ ఆంటూ లేని చట్టంతో హడావుడి చేశారు. మరోవైపు చేయని తప్పులకు అక్రమ కేసులు పెట్టి మహిళల్ని వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎ1 ముద్దాయి విద్యాసాగర్ దీనికి సూత్రధారని, అతడితో పాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న ప్రతిఒక్కరిని శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు తప్పు చేసిన ఎన్డీయే ప్రభుత్వం వదిలిపెట్టబోదని హెచ్చరించారు. అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అర్హత ఉన్న ప్రతిఒక్కరూ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చుని. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2029 నాటికి నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని, గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఎన్టీఆర్ కాలనీల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 1500 కొత్త బస్సులు కొనాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. మరో రెండు నెలల్లో ఉద్యోగ మేళా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జీవీ ఆంజనేయులు చెప్పారు.



## వరద బాధితులను ఉదారంగా ఆదుకుంటున్న ప్రభుత్వం

**◆ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు**

పొన్నూరు (చైతన్యరథం): వరద సమయంలో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు, రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అండగా నిలిచారని పొన్నూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. పెదకాకాని మండలం అగతవరప్పాడులో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఇతర టీడీపీ నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. విజయవాడలో వరదల వల్ల నష్టపోయిన ముంపు బాధితులకు చంద్రబాబునాయుడు ఉదారంగా సాయం అందించారు. పొన్నూరు నియోజకవర్గంలోనూ భారీ వర్షాల వల్ల రైతులు నష్టపోయారు. వారికి అన్ని విధాల ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అండగా నిలిచారు. వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అనేక హామీలు నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు గోళ్ల ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు, నల్లపనేని అమర్ నాథ్ బాబు, దేరంగుల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వంతో.. మంచి రోజులు వచ్చాయి

**◆ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి**

ఎమ్మిగనూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం నందవరం మండల కేంద్రమైన నందవరంలో 5వ రోజు "ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక " కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి



కుళాయిలు వేసే (పథకంనకు) పైలాన్‌కు పూజా నిర్వహించి అనంతరం బస్టాండ్ దగ్గర ఉండే పంచాయతీ కార్యాలయ ఆవరణ నందు 5వ రోజు "ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక" కార్యక్రమంలో బీవీ జయనాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ... మంచి ప్రభుత్వంతో.. మంచి రోజులు వచ్చాయి... కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం మని, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ అందించి వారి జీవితాల్లో సంతోషాన్ని నింపారని, మరోవైపు దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని దశలవారీగా నెరవేర్చి తీరుతామని తెలిపారు.

# సంక్షోభం నుంచి సంక్షేమం వైపు పయనం

**◆రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం**

నెల్లూరు (చైతన్యరథం) : కూటమి పాలన వంద రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మంగళవారం నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో టీడీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. గత వంద రోజుల పాలనలో ప్రజలకు జరిగిన మేలు గురించి గడపగడపుకు వెళ్లి వివరించిన ఆయన ఇంటిపై స్టిక్కర్లు అంటించారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ దారుణంగా దెబ్బతిన్నాయని, దోచుకోవడమే లక్ష్యంగా సాగిన వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో తిరుమలలో లెక్కలేనన్ని తప్పులు జరిగాయని, నేరాలు, మోసాలు చేసిన నిందితులను ఛైర్మన్లుగా, బోర్డు సభ్యులుగా నియమించడం దారుణమన్నారు.ఉద్దేశపూర్వకంగానే తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారని, కాసుల కుక్కర్తితోనే నచ్చిన వారికి నెయ్యి కాంట్రాక్టు ఇచ్చేలా నిబంధనల మార్పు చేశారని మండిపడ్డారు. తమ స్వలాభం కోసం స్వామివారితో ఆటలాడిన వారి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. వచ్చే నెల అక్టోబర్ నుంచి ప్రభుత్వ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం... కొత్త పింఛన్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టనన్నామని, దివ్యాంగులు, ఒంటరి



మహిళ, వితంతు పింఛన్లు ఇచ్చేవిధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందింస్తుందన్నారు. వంద రోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వమని గుర్తింపు తెచ్చుకుందని, నెల్లూరు నగరాభివృద్ధిలో మంత్రి నారాయణ చూపించిన చొరవ మరవలేదిన్నారు. సంక్షేమం, అభివృద్ధి వేగంగా చేస్తూ వంద రోజుల పాలనలోనే ప్రజల మన్నన పొందడం కూటమి ప్రభుత్వం ఘనత అని సుబ్బారావు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఎన్నో కష్టాలు, నష్టాలు ఎదుర్కొన్న కూటమి ప్రభుత్వం... ఇప్పుడిప్పుడే గాడిలో పడుతుందన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**◆ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ (ద్రైతన్యరథం): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మండలంలోని పల్లగిరి గ్రామంలో మంగళవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజులు పూర్తి అయిందన్నారు. ఇంత తక్కువ కాలంలోనే సీఎం చంద్రబాబు అనేక పథకాలను అమలు దేశారన్నారు.ముఖ్యంగా పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డిఎస్సీ విడుదల, అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర వాటిని చేపట్టి ఇది చేతల ప్రభుత్వంగా నిరూపణ చేశారని అన్నారు. వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా వైఎస్ జగన అపవిత్రం చేశారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు గత వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఎసిఏ తరపున సీఎం రిలీఫ్ ఫండ్‌కి రూ.కోటి అందజేత

**◆సీఎం చంద్రబాబును కలిసిన ఎంపి కేశినేని శివనాథ్**

విజయవాడ (చైతన్యరథం): ఎసిఏ అధ్యక్షుడిగా ఎంపి కేశినేని శివనాథ్ ఎసిఏ తరుపున వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయల చెక్‌ను సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అందజేశారు. ఎసిఏ అధ్యక్షుడి ఎన్నికైన సందర్భంలో ఎంపి కేశినేని శివనాథ్ ఎసిఏ తరుపున వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కి కోటి రూపాయలు ప్రకటించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు కోటి రూపాయలు చెక్‌ను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసిఏ ఉపాధ్యక్షుడు వెంకట ప్రశాంత్, కార్యదర్శి సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ గౌరు విష్ణు తేజ్ పాల్గొన్నారు.

# భారత్-బంగ్లాదేశ్ రెండో టెస్ట్‌కు బ్లాక్ సాయిల్ పిచ్



బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో కీలక పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి కాన్పూర్ వేదికగా ప్రారంభం కానున్న రెండో టెస్ట్‌లో పర్యాటక బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. తొలి టెస్ట్‌లో 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా.. రెండో టెస్ట్‌లోనూ బంగ్లాదేశ్‌ను ఓడించాలనుకుంటుంది.

తద్వారా సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో పాటు డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలనుకుంటోంది. ఇప్పటికే కాన్పూర్ చేరిన టీమిండియా నెట్స్‌లో గంటల కొద్దీ శ్రమిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్ కోసం బ్లాక్ సాయిల్ పిచ్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తొలి టెస్ట్‌కు రెడ్ సాయిల్ పిచ్‌ను సిద్ధం చేయగా.. ఈ వికెట్ పేస్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్, స్పిన్‌కు సహకరించింది.

రెండో టెస్ట్‌కు కూడా ఇదే తరహా సమతూకమైన రెడ్ సాయిల్ పిచ్ సిద్ధం చేస్తారని ప్రచారం జరిగింది. కానీ ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ వివరాల ప్రకారం బ్లాక్ సాయిల్ పిచ్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. బ్లాక్ సాయిల్ పిచ్‌పై స్పిన్నర్లకు అడ్వాంటేజ్ ఉంటుంది. సహజంగా కాన్పూర్ వికెట్ స్పిన్నర్లకు సహకరిస్తోంది. ఇప్పుడు బ్లాక్ సాయిల్ పిచ్ రెడీ చేస్తుండటంతో ఇరు జట్లు ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంది.

చెన్నై టెస్ట్‌లో టీమిండియా ముగ్గురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో ఆడింది. కాన్పూర్‌లో మాత్రం ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగితే కుల్దీప్ యాదవ్ జట్టులోకి వస్తాడు. ఆకాశ్ దీప్, మహమ్మద్ సిరాజ్‌ల్లో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. 2021లో ఇక్కడ జరిగిన టెస్ట్‌లో భారత్ ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది.

జడేజా, అశ్విన్‌తో పాటు అక్షర్ పటేల్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ 6 వికెట్లతో సత్తా చాటాడు. ఈ ఫామ్‌ను పరిగణలోకి తీసుకుంటే అక్షర్ పటేల్‌ను తుది జట్టులోకి తీసుకొవచ్చు. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కూడా రెండో టెస్ట్‌లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని టీమిండియాకు సూచించాడు. కాన్పూర్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందని చెప్పాడు.

బ్లాక్ సాయిల్ పిచ్ బంగ్లాదేశ్‌కు కలిసి రానుంది. ఆ జట్టు సొంతగడ్డపై ఎక్కువగా బ్లాక్ సాయిల్ పిచ్‌లపైనే ఆడుతోంది. పైగా ఆ జట్టులో వరల్డ్ క్లాస్ స్పిన్నర్లు ఉన్నారు.

# పి.వి సింధును మళ్లీ పోడియంపైకి తీసుకురావడమే నా లక్ష్యం: అనూప్ శ్రీధర్



భారత స్టార్ షట్లర్ పి.వి. సింధుకు మాజీ ఆటగాడు అనూప్ శ్రీధర్ కొత్త కోచ్‌గా వ్యవహరించనున్నారని ఆమె తండ్రి పి.వి.రమణ వెల్లడించిన సంగతి తెలిసిందే. గచ్చిబౌలి స్టేడియంలో గత మూడు వారాలుగా శ్రీధర్ ఆధ్వర్యంలో ఆమె శిక్షణ పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ మీడియాతో మాట్లాడుతూ.. పీవీ సింధును మళ్లీ పోడియంపైకి తీసుకురావడమే తన గోల్ అని వెల్లడించారు. ఆమెలో విజయం సాధించాలనే తపన ఉందని, ఆటలో స్థిరత్వం తీసుకురావడంలో సహకరించడమే తన లక్ష్యమని తెలిపారు.

“కొన్ని వారాల క్రితం నేను సింధు బృందంతో మాట్లాడాను. ఈ నెల ప్రారంభం నుంచి హైదరాబాద్‌లో గచ్చిబౌలి స్టేడియంలో నా వద్ద శిక్షణ పొందుతోంది. మాకు పురోగతి కనిపించింది. రెండు వారాల్లో ఐరోపాలో జరగనున్న టోర్నమెంట్లకు వెళ్లనున్నాం. మేం దీర్ఘకాలిక ఒప్పందంలో లేకపోవడంతో.. 2025 కోసం ప్లాన్ చేయడం కష్టం. వచ్చే ఏడాది జరగనున్న టోర్నమెంట్లలో మెరుగైన ప్రదర్శన చేయాలని ఆమె లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఆటలో స్థిరత్వం తీసుకురావడంపైనే ప్రధానంగా దృష్టిసారించాను. ఈ మూడు వారాల్లో పురోగతి కనిపించింది. కానీ, చేయాల్సింది చాలా ఉంది” అని ఆయన మీడియాకు వెల్లడించారు.

త్వరలో ఫిన్లాండ్‌లో జరిగే ఆర్కిటిక్ ఓపెన్ సింధుతో అనూప్ పని చేయబోతున్నారని సింధు తండ్రి వెల్లడించారు. “బెంగళూరులో ఇక సింధు శిక్షణ కొనసాగించదు. హైదరాబాద్లో ట్రైనింగ్లో పాల్గొంటుంది. ప్రస్తుత కోచ్ ఆగస్ సాంటసోతో ఒప్పందం ముగియనుండటంతో.. ఫిన్లాండ్‌లో జరిగే టోర్నీ వరకు సింధుకు కోచ్‌గా అనూప్ శ్రీధర్ వ్యవహరిస్తారు. గతంలో పని చేసిన కొరియా కోచ్ పార్క్ సంగ్ పేరు కూడా పరిగణనలోకి వచ్చినా, అతడిని కొనసాగించడం వల్ల సానుకూల ఫలితాలు రావట్లేదని భావించాం” అని రమణ పేర్కొన్నారు. 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం సాధించిన ఈ భారత స్టార్.. 2020 టోక్యో క్రీడల్లో కాంస్యం నెగ్గింది. 2024 పారిస్ క్రీడల్లో మాత్రం క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది.

# చరిత్ర సృష్టించిన ఇండీ రేసింగ్ !



భారత తొలి ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్ జట్టు ఇండీ రేసింగ్ చరిత్ర సృష్టించింది. ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ ప్రపంచకప్‌లో కాంస్య పతకం సాధించిన తొలి జట్టుగా చరిత్రకెక్కింది. స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మోంటానా వేదికగా జరిగిన ఈ టోర్నీలో ఇండీ రేసింగ్ మూడో స్థానంలో నిలిచింది. తద్వారా అరంగేట్ర సీజన్‌లో పతకాన్ని సొంతం చేసుకుంది.

ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్ కప్ చివరి రౌండ్‌లో ఇండీ రేసింగ్ మహిళా రైడర్ శాంత్రా గోమెజ్ సత్తా చాటింది. మహిళల విభాగంలో శాంత్రా గోమెజ్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సాధించగా.. ఓవరాల్‌గా ఇండీ రేసింగ్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకుంది. ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన నాలుగు రేసుల్లో ఇండీ రేసింగ్ 479 పాయింట్లు సాధించింది.

బొనెల్ రేసింగ్ జట్టు 498 పాయింట్లతో చాంపియన్‌గా అవతరించగా.. 490 పాయింట్లతో హొండా రేసింగ్ టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో ఇండీ రేసింగ్ రైడర్ శాంత్రా గోమెజ్ 271 పాయింట్లతో సీజన్ విజేతగా నిలిచింది. ఇండీ రేసింగ్ జట్టులోని ఇతర రైడర్లు స్పెన్సర్ విల్టన్, రూనర్ సుదమాన్‌లు వరుసగా 162, 146 పాయింట్లతో మూడో స్థానంలో నిలిపారు.

ఈ విజయంపై ఇండీ రేసింగ్ టీమ్ ఓనర్ కంకణాల అభిషేక్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇదో ప్రత్యేక అనుభూతి అని చెప్పుకొచ్చాడు. ‘ఈ రేసింగ్ జర్నీలో తొలి సీజన్లోనే మూడో స్థానంలో నిలిచి మెడల్ సాధించటం గొప్పగా ఉంది. రేసింగ్‌లోనూ భారత్‌కు పతకం తీసుకొచ్చే జట్టును మన అభిమానులకు అందించటం యజమానికి నాకు ఒక ప్రత్యేక అనుభూతి. భారత్‌లో 30 కోట్ల మంది రైడర్లు ఉన్నారు. ఇప్పుడు భారత్‌లో బైక్ ఉన్న ప్రతి కుర్రాడు రేసింగ్ గురించి కలలు కంటాడు’ అని తెలిపారు.

# మహిళల టీ20 వరల్డ్ కప్‌కు ఐసీసీ కీలక నిర్ణయం

మహిళల టీ20 వరల్డ్ కప్ ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నది. యూఏఈ వేదికగా వచ్చే నెల 3 నుంచి టోర్నీ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచకప్ మ్యాచ్ బాధ్యతలను మహిళలకే అప్పగించింది. టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ అఫీషియల్స్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ప్యానెల్‌లో పూర్తిగా మహిళలనే ఎంపిక చేయడం గమనార్హం.

**మ్యాచ్ అఫీషియల్స్‌గా అందరూ మహిళలే**




13 మంది మ్యాచ్ అఫీషియల్స్‌తో ప్యానెల్‌ను ప్రకటించగా.. అందులో 10 మంది అంపైర్లు, ముగ్గురు మ్యాచ్ రిఫరీలు ఉన్నారు. ఇటీవల ద్వైపాక్షిక సిరీస్‌లు, ఇతర క్రికెట్ టోర్నీల్లో వారి ఫామ్ ఆధారంగా అర్హులైన వారినే ఎంపిక చేసినట్లు ఐసీసీ తెలిపింది. భారత్ నుంచి అంపైర్‌గా వృందా రతి, రిఫరీగా జీఎస్ లక్ష్మి ఎంపికయ్యారు. లక్ష్మి గతేడాది టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు రిఫరీగా వ్యవహరించింది.

అంపైర్ల బృందంలో ఆస్ట్రేలియాకు చెందిన క్లైరో పోలోసాక్ అందరికంటే అనుభవజ్ఞురాలు. అంపైర్‌గా ఆమెకు ఇది 5వ టీ20 వరల్డ్ కప్. అలాగే, జింబాబ్వేకు చెందిన సారాహ్ దంబనవన తొలిసారిగా మహిళల టీ20 ప్రపంచకప్లో అంపైర్‌గా వ్యవహరించనుంది.

**మ్యాచ్ రిఫరీలు** : జీఎస్ లక్ష్మి, శాంద్రే ఫ్రిట్జ్, మిచెల్ పెరీరా

**అంపైర్లు** : రెన్ అగెన్‌బ్యాగ్, కిమ్ కాటన్, సారాహ్ దంబనవన, అన్నా హ్యారీస్, నిమలి పెరీరా, క్లైయిరో పోలోసాక్, వృందా రతి, సూ రెడ్‌ఫెర్న్, ఎలోసి షెరిడాన్, జాక్విలిన్ విలియమ్స్.

## నేడు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ భేటీ



బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ భేటీ బుధవారం జరగనుంది. ఐసీసీ ఛైర్మన్‌గా బీసీసీఐ కార్యదర్శి జైషా ఎన్నిక కావడంతో.. కొత్త కార్యదర్శి నియామకం తప్పనిసరి కానుంది. అయితే, ఈసారి సమావేశంలో దానిపై నిర్ణయం తీసుకొనే అవకాశం లేదని క్రికెట్ వర్గాల నుంచి వస్తున్న మాట. అసలు ఆ అంశమే చర్చకు రాకపోవచ్చని సమాచారం. ఐసీసీ ఛైర్మన్‌గా జైషా డిసెంబర్ 1 నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు. మరికొద్ది రోజుల్లో బెంగళూరు వేదికగా 93వ సాధారణ సర్వసభ్య సమావేశం (ఏజీఎం) నిర్వహించనుంది. ఆలోగా అపెక్స్ కౌన్సిల్ బేటీ జరగనుంది. ఇప్పటికిప్పుడు బీసీసీఐ కొత్త కార్యదర్శి నియామకంపై నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. ఏజీఎం వరకు కార్యదర్శిగా జైషానే కొనసాగుతారు. అయితే, అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఐపీఎల్ రిటెన్షన్, రైట్ టు మ్యాచ్ నిబంధనల గురించి కూడా చర్చకు రాకపోవచ్చని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

### బైజూస్‌తో పేమెంట్ సెటిల్‌మెంట్ కీలకం

బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎనిమిది అంశాలపై చర్చ జరగనుందని సమాచారం. వాటిల్లో అత్యంత కీలకమైంది బైజూస్‌కు సంబంధించి పేమెంట్‌ను సెటిల్ చేసుకోవడం ఒకటి. బైజూస్‌తో బీసీసీఐ స్పాన్సర్‌షిప్ ఒప్పందం గతేడాది మార్చితోనే ముగిసింది. 2019 మార్చిలో బైజూస్‌తో బీసీసీఐ ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ఒక ఏడాదిపాటు దానిని పొడిగించింది. కానీ, బైజూస్ మాత్రం 2022 సెప్టెంబర్ వరకే పేమెంట్ చేసింది. అక్టోబర్ 2022 నుంచి మార్చి 2023 వరకు ఉన్న బకాయిలను రాబట్టేందుకు ఏం చేయాలనే దానిపై అపెక్స్ బేటీలో చర్చ జరగనుంది. బెంగళూరులో కొత్తగా నిర్మించిన జాతీయ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవం పైనా, ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయం రిన్నోవేషన్‌పైనా చర్చించనున్నారు.

## పారిస్ పారా ఒలింపిక్స్ పతక విజేతలకు నజరానా

**రూ. 50 లక్షలు ప్రకటించిన బీఏఐ**



ఇటీవల పారిస్ పారాలింపిక్స్‌లో పతకాలు సాధించిన పారా షట్లర్లకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బీఏఐ) మంగళవారం క్యాష్ రివార్డు ప్రకటించింది. మెడల్స్ గెలిచిన ఐదుగురికి కలిపి మొత్తం రూ. 50 లక్షలు ఇవ్వనున్నట్టు వెల్లడించింది. పారిస్ పారాలింపిక్స్‌లో పారా షట్లర్లు అదగొట్టారు. స్వర్ణంతోసహా ఐదు పతకాలు అందించారు. పురుషుల సింగిల్స్‌లో నితీశ్ కుమార్(ఎస్ఎల్3) స్వర్ణం సాధించగా.. సుహాస్ యతిరాజ్ (ఎస్ఎల్4) రజతం గెలుచుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో తులసిమతి మురుగేసన్(ఎస్‌యూ5) సిల్వర్ మెడల్, మనీషా రామదాస్ (ఎసూ5), నిత్యశ్రీ శివన్(ఎస్‌హెచ్6) బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

మొత్తం రూ. 50 లక్షల్లో గోల్డ్ మెడలిస్ట్ నితీశ్కు రూ. 15 లక్షలు, సిల్వర్ మెడలిస్టు సుహాస్ యతిరాజ్, తులసిమతిలకు రూ.10 లక్షల చొప్పున అందనున్నాయి. ఇక, కాంస్య పతక విజేతలు మనీషా, నిత్యశ్రీలకు చెరో రూ. 7.5 లక్షలు దక్కుతాయి. ‘పారాలింపిక్స్‌లో దేశానికి పతకాలు అందించడంలో వారు చేసిన సహాయాన్ని గుర్తించడంలో నగదు బహుమతి ఒక మార్గం. పారా బ్యాడ్మింటన్ను దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి, ప్లేయర్లు మరిన్ని విజయాలు సాధించడంలో సహాయం చేయడానికి బీఏఐ కట్టుబడి ఉంది.’ అని బీఏఐ జనరల్ సెక్రెటరీ సంజయ్ మిశ్రా తెలిపారు. కాగా, పారిస్ పారాలింపిక్స్‌లో భారత పారా షట్లర్లు రికార్డు స్థాయిలో 29 పతకాలు సాధించిన విషయం తెలిసిందే.

# రైలు పట్టాల విధ్వంసం కుట్రలపై అప్రమత్తంగా ఉన్నాం

◆దుండగులపై కఠిన చర్యలు తప్పవు

◆కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టీకరణ

జైపూర్: ఇటీవల తరచు రైలు పట్టాలపై ఎల్పీజీ సిలెండర్లు, ఇనుపరాడ్లు, సిమెంట్ ఇటుకలు పెట్టి రైళ్లు పట్టేలు తప్పేలా చేస్తున్న కుట్రల ఘటనలపై రైల్వే శాఖ అప్రమత్తమైంది. ఇలాంటి ఘటనలపై తాము అప్రమత్తంగా ఉన్నట్టు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ట్రాక్ విధ్వంసానికి పాల్పడే దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జైపూర్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "ఇలాంటి ఘటనలపై రైల్వే శాఖ అప్రమత్తంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు, డీజీపీలు, హోం శాఖ కార్యదర్శులతో చర్చలు జరుపుతున్నాం. ఎన్ఐఏ కూడా భాగస్వామ్యమైంది. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్)తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లతో అన్ని రైల్వే జోన్ల అధికారులు కలిసి పనిచేస్తున్నారని చెప్పారు.



రైలు పట్టాలపై గ్యాస్ సిలెండర్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలు వంటి వస్తువులు కనిపించిన పలు ఘటనలు ఇటీవల కాలంలో చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 22న గూడ్స్ రైలు ప్రయాగ్‌రాజ్ నుంచి కాన్పూర్ వెళ్తుండగా పట్టాలపై గ్యాస్ సిలెండర్ కనిపించడంతో డ్రైవరు ఎమర్జెన్సీ బ్రేక్ వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఇదే తరహా ఘటన సెప్టెంబర్ 15న జరిగింది. కాళింది ఎక్స్‌ప్రెస్ కాన్పూర్‌లో ఆగడానికి కొద్ది నిమిషాల ముందు పట్టాలపై డ్యామేజ్ అయిన సిలెండర్, ఇతర వస్తువులు ఉండటాన్ని కనుగొన్నారు. సెప్టెంబర్ 21న ఉత్తరప్రదేశ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఫిష్ ప్లేట్లను ఓపెన్ చేసి పారిపోయారు. కీమెన్ అప్రమత్తం చేయడంతో రైళ్ల రాకపోకలను కొద్దిసేపు నిలిపేశారు. పట్టాలు తప్పేందుకు కుట్ర పన్నారనే ఆరోపణపై గత మంగళవారం ముగ్గురు రైల్వే ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసారు. మరో ఘటనలో ఆదివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో భటిండా-ఢిల్లీ మార్గంలోని రైలు పట్టాలపై తొమ్మిది ఇనుప రాడ్లు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.

# మీటూ కేసులో సిద్ధిఖీపై అరెస్ట్ వారెంట్ జారీ

◆నటుడి కోసం పోలీసుల గాలింపు

తిరువనంతపురం: మీటూ కేసులో మలయాళ సీనియర్ నటుడు సిద్ధిఖీపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. తనపై అత్యాచారం చేశాడంటూ నటి రేవతి సంపత్ సిద్ధిఖీపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. నటి ఫిర్యాదును స్వీకరించిన తిరువనంతపురం పోలీసులు సిద్ధిఖీపై అత్యాచారం సహా నాన్ బెయిలబుల్ నేరాల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుల నేపథ్యంలో ముందస్తు బెయిల్ కోసం సిద్ధిఖీ కేరళ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన న్యాయస్థానం నటుడి పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు ఇచ్చిన తీర్పుతో కేరళ పోలీసులు సిద్ధిఖీని అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు అతడికి లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం నటుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది.



ఇదిలావుండగా మలయాళ సినీ పరిశ్రమలో ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. మలయాళ చిత్ర పరిశ్రమలోని మహిళలపై జరుగుతోన్న వేధింపులపై కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీని ఏర్పాటు చేయగా.. ఈ కమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. ఈ నివేదిక నేపథ్యంలో నటి రేవతి సంపత్.. నటుడు సిద్ధిఖీపై అత్యాచారం ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలు మాలీవుడ్ ఇండస్ట్రీలో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి.

అసలు ఏం జరిగిందంటే.. సిద్ధిఖీ తనను ట్రాప్ చేసి రేప్ చేశాడంటూ రేవతి సంపత్ ఆరోపించింది. ఒక సినిమా గురించి సిద్ధిఖీ వద్దకు వెళ్లినప్పుడు నాపై అత్యాచారం చేశాడు. తనతో పాటు తన స్నేహితులను కూడా లైంగికంగా సిద్ధిఖీ వేధించాడంటూ రేవతి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ నేపథ్యంలో సిద్ధిఖీపై లైంగిక ఆరోపణలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి రేవతి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆహారంలో కల్తీ సహించం

◆యుపీ సీఎం యోగి హెచ్చరిక

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో సామాన్య ప్రజానీకం అనునిత్యం తీసుకునే జ్యూస్‌లు, పప్పుధాన్యాలు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాల్లో మానవ వ్యర్థాలు కలుస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో తరచు వెలుగు చూస్తుండటంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీరియస్ అయ్యారు. వీటిని 'అసహ్యకరమైన' చర్యలుగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని, వీటివల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

ఆహారంలో కల్తీ ఘటనలపై మంగళవారం అత్యున్నత స్థాయి సమావేశాన్ని యోగి ఆదిత్యనాథ్ ఏర్పాటు చేశారు. అన్ని హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు సహా ఆహార విక్రయశాలలపై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాలను పెంచేందుకు కఠిన ఆదేశాలను జారీ చేశారు.

ఇందులో భాగంగా ఆహార సంస్థలపై ముమ్మర తనిఖీలు నిర్వహించాలి. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించాలి. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్, స్థానిక యంత్రాగం మధ్య పూర్తి సమన్వయంతో ఈ తనిఖీలు జరపాలి. ఆపరేటర్లు, మేనేజర్లు, సిబ్బందిని సైతం తనిఖీలు చేయాలి.

ఆహార సంస్థలు తప్పనిసరిగా తమ ఆపరేటర్లు, ప్రొప్రయిటర్లు, మేనేజర్ల పేర్లు, చిరునామాలను బోర్డులపై ప్రదర్శించాలి. ఇందుకోసం అవసరమైతే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్‌కు సవరణలు చేయాలి. ఫుడ్ సెంటర్లు, డైనింగ్ ప్రాంతాలతో సహా కీలకమైన చోట్ల సీసీటీవీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. సీసీటీవీ ఫుటేజ్‌ను ఆపరేటర్లు భద్రంగా ఉంచాలి. అధికారులు కోరినప్పుడు వాటిని అందుబాటులో ఉంచాలి. ఆహార పదార్థాలు తయారు చేసేటప్పుడు, సర్వీస్ చేసేటప్పుడు వంటవాళ్లు, వెయిటర్లు సహా సిబ్బంది తప్పనిసరిగా మాస్కులు, గ్లౌజులు ధరించాలి. పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలి. ఆహార పదార్థాల్లో మానవ వ్యర్థాలు, హానికరమైన పదార్థాలను కలిపినట్లు తేలితే దోషులకు కఠిన జరిమానాలు విధిస్తారు. ఆహార భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై తక్షణ చర్యలు ఉంటాయి. ఆహార పదార్థాల తయారీ, అమ్మకాల విషయంలో ఈ కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఆహార భద్రత విషయంలో ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని, ప్రజారోగ్యం విషయంలో రాజీపడేది లేదని, భవిష్యత్‌లో ఆహార కల్తీ ఘటనలు పునరావృతం కారాదని ముఖ్యమంత్రి తమ ఆదేశాల్లో స్పష్టం చేశారు.



# ముడా కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు హైకోర్టులో చుక్కెదురు

బెంగళూరు: కర్ణాటక రాజకీయాల్లో ముడా స్కామ్ కలకలం సృష్టిస్తోన్న తరుణంలో.. హైకోర్టులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ కుంభకోణానికి సంబంధించి తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సీఎం హైకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్‌ను తాజాగా కోర్టు కొట్టివేసింది. గవర్నర్ థావర్చంద్ గెహ్లాత్, ముఖ్యమంత్రి, పిటిషనర్ల తరపు వాదనలు విన్న కోర్టు ఈ రోజుకు తీర్పు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. తాజాగా సీఎం పిటిషన్‌ను తోసిపుచ్చుతూ.. గవర్నర్ చర్యలు చట్టప్రకారం ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఆయన చర్యల్లో ఎలాంటి లోపాలు లేవని, ఈ కేసులో పేర్కొన్న అంశాలు విచారణ చేయాల్సి ఉందని స్పష్టం చేసింది.



'ముడా' స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబ సభ్యులు లబ్ధి పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు దాఖలాలతో సామాజిక కార్యకర్త టి.జె. అబ్రహం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కృష్ణ, ప్రదీపుకుమార్ ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదుల మేరకు ఆగస్టు 16న సీఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఈ ఆదేశాలను రద్దు చేయాలని మంత్రివర్గం తీర్మానించగా.. దానిని గవర్నర్ తోసిపుచ్చారు. దాంతో సీఎం హైకోర్టును ఆశ్రయించారు. ఈ తీర్పు సిద్ధరామయ్య భవిష్యత్తుకు ఎంతో కీలకమని రాజకీయవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. ఆయన విచారణను ఎదుర్కోవాల్సి వస్తే రాజీనామా చేయాలన్న డిమాండ్ విపక్షాల నుంచే కాకుండా స్వపక్షం నుంచీ వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తోన్న ఎంతోమంది ఈ తీర్పు నేపథ్యంలో స్పందించే అవకాశాలు కన్పిస్తున్నాయి. మరోవైపు, ఆయన వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.

# తమిళనాడులో ముమ్మరంగా ఎన్ఐఏ సోదాలు

చెన్నై: తమిళనాడులోని పదకొండుచోట్ల మంగళవారం ఎన్ఐఏ సోదాలు నిర్వహిస్తోంది. ఉగ్రవాదం కుట్ర కేసులో తనిఖీలు జరుగుతున్నాయి. ఈ విచారణకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉన్నది. చెన్నై, పుదుకొట్టై, కన్యాకుమారిల్లో సోదాలు జరుగుతున్నాయి. హిజ్ ఉత్ తహిర్ కేసు విచారణలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిషేధిత ఉగ్రవాద సంస్థలకు రిక్రూట్మెంట్ చేస్తున్న నేపథ్యంలో ఎన్ఐఏ తనిఖీలు చేపట్టింది.

### హిజ్బ్ ఉత్ తహ్రీర్ నేపథ్యమిది..

హిజ్బ్ ఉత్ తహ్రీర్ అనే సంస్థ ఆవేశపూరిత ప్రసంగాలు చేస్తూ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుంది. అంతేకాదు యువతను జిహాద్‌కు సిద్ధం చేయడమే కాకుండా వారికి ఆయుధ శిక్షణ కూడా ఇస్తుంది. రాడికల్ టెర్రరిస్టు సంస్థ కూడా జీవ ఆయుధాల తయారీలో ట్రైనింగ్ ఇస్తున్నారు. దీంతోపాటు ఈ సంస్థ మత మార్పిడిలను ప్రోత్సహిస్తుంది. ఆ విధంగా లవ్ జిహాద్ ఘటనల్లోనూ వీరి హస్తం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

### తండ్రీకొడుకులు

చెన్నై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ తెలిపిన ప్రకారం రాయపేటకు చెందిన తండ్రీకొడుకులు, వారి సహచరుల ప్రకారం హిజ్బ్-ఉత్-తహ్రీర్‌లో చేరడానికి సిద్ధమైనట్లు వెలుగులోకి వచ్చింది. ఉగ్రవాదానికి సంబంధించిన కేసును క్రైం బ్రాంచ్ ఎన్ఐఏకు అప్పగించింది. దీంతో గతంలో ఇదే కేసులో అరెస్టయిన కొందరు నిందితులను కూడా ప్రస్తుతం విచారిస్తున్నారు. విచారణలో కొంత సమాచారం అందుకున్న తర్వాత వెంటనే పుదుకోట్టై, కన్యాకుమారి, తాంబరంతో సహా 11 ప్రదేశాలలో ఎన్ఐఏ చర్యలు ప్రారంభించింది.




### లండన్ కేంద్రంగా..

ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్‌లో హిజ్బుత్ తహ్రీర్‌తో సంబంధం ఉన్న 16 మందిని అరెస్టు చేశారు. వీరిలో సగం మంది మతం మారిన తర్వాత ముస్లింలుగా మారినవారే. ఈ ఛాందసవాద సంస్థ లక్ష్యం ఇస్లామిక్ దేశాన్ని సృష్టించడం. అల్లాను నమ్మని వ్యవస్థను రద్దు చేయాలని ఒక వెబ్‌సైట్ కూడా ఉంది. ఈ సంస్థ 1952లో జెరూసలెంలో స్థాపించబడింది. దీని ప్రస్తుత ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉండటం విశేషం. దీని నెట్‌వర్క్ యూరప్, దక్షిణాసియాలో ఉంది. నివేదికల ప్రకారం ఈ సంస్థ మూలాలు ఇండోనేషియాలో కూడా ఉన్నాయి. ఇస్లామిక్ దేశాన్ని సృష్టించడమే ఈ సంస్థ లక్ష్యం.

# అమెరికాకు బాగా దగ్గరైన భారత్ ప్రధాని మోదీ

**అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి**

భారతదేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోదీ అని, యూఎస్ చరిత్రలో భారత్‌కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్ అని ఆయన అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కొనియాడారు. భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వీరిరువురి మధ్య చాలా స్నేహపూరిత సంబంధాలున్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి, సంబంధాలకు వీరి మధ్య ఉన్న స్నేహమే కారణమని పొగిడారు.

భారత్, అమెరికా మధ్య పెరుగుతున్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, సాయుధ, సాంస్కృతిక సహకారంలో వృద్ధికి సహకరిస్తాయని గార్సెట్టి అన్నారు. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్లు సభ్యదేశాలుగా ఉన్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సును ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారానికి శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు.

"క్వాడ్ సదస్సు సభ్యదేశాల మధ్య ఒక విజన్, అభివృద్ధి, సహకారం, సమస్యల పరిష్కారం గురించి చర్చించే వేదిక. ఇండో-పసిఫిక్ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి మేము చురుగ్గా పని చేస్తున్నాం" అని



గార్సెట్టి పేర్కొన్నారు.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నివాసంలో క్వాడ్ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య ఆందోళనలు, వ్యూహాలు, కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడంపైనా చర్చించుకున్నారు.

సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది.

ప్రధాని మోదీ విడివిడిగా జపాన్ ప్రధాని ఫుమియో కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. అనంతరం ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ద్వైపాక్షిక భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ శాంతి స్థాపనకు భారత్ మద్దతును మోదీ పునరుద్ఘాటించారు.

## లెబనాన్ వైపే చైనా మొగ్గు



గాజా యుద్ధంలో కొంత తటస్థంగా ఉన్న బీజింగ్.. లెబనాన్ విషయంలో మాత్రం స్పష్టమైన వైఖరి తీసుకొంది. యుద్ధంతో అట్టుడుకుతున్న బీరుట్‌కు చైనా నుంచి మద్దతు లభించింది. ఆ దేశ సార్వభౌమాధికారం, భద్రతను కాపాడుకొనేందుకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించింది. సోమవారం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, లెబనాన్ మంత్రి అబ్దుల్లా బవు హబీబ్ న్యూయార్క్‌లో భేటీ అయ్యారు. బీరుట్‌పై ఇజ్రాయెల్ వాయుసేన దాడులను వాంగ్ యీ ఖండించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై వారు చర్చించు కొన్నట్లు చైనా విదేశాంగశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

పరిస్థితులు ఎంతలా మారినా.. బీజింగ్ మాత్రం న్యాయం వైపే బలంగా నిలబడుతుందని పేర్కొంది. లెబనాన్ సహా అరబ్ సోదరులకు చైనా మద్దతు ఉంటుందని ప్రకటించింది. "లెబనాన్‌లో కమ్యూనికేషన్ పరికరాల పేలుళ్ల సహా.. ప్రాంతీయంగా జరుగుతున్న పరిణామాలను చైనా జాగ్రత్తగా గమనిస్తోంది. పౌరులపై విచక్షణారహితంగా జరిగిన దాడిని చైనా వ్యతిరేకిస్తోంది" అని వాంగ్యీ ఈ భేటీ సందర్భంగా వెల్లడించారు.

చైనా పశ్చిమాసియాలో శాంతి కోసం పనిచేస్తోందని వాంగ్ పేర్కొన్నారు. అరబ్ సమాజం, అంతర్జాతీయ మిత్రులతో కలిసి దీనిని కొనసాగిస్తామని వెల్లడించారు. హింసకు హింసతో పరిష్కారం లభించదని అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో అతి పెద్ద మానవతా సంక్షోభానికి కారణమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సమాజం స్పష్టమైన వైఖరిని అనుసరించాలని, అరబ్ దేశాలు ఏకం కావాలని సూచించారు.

ఇప్పటివరకు గాజాకు పరిమితమైన హమాస్-ఇజ్రాయెల్ పోరు.. ఇప్పుడు లెబనాన్ వైపునకు విస్తరించింది. గత మంగళవారం పేజర్లు, బుధవారం వాకీటాకీల పేలుళ్లు, శుక్రవారం హెజ్బొల్లా అగ్రశ్రేణి కమాండర్ల మరణంతో ఉద్రిక్తతలు సోమవారం పతాక స్థాయికి చేరుకు న్నాయి. దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర స్థాయిలో విరుచుకుపడింది. సైదా, మరజాయూన్, టైర్, జహరానితో బెకా లోయలోని జిల్లాలపై యుద్ధ విమానాలు, డ్రోన్లతో బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది.

## సముద్రగర్భంలో అరుదైన షార్క్ చేప!

**న్యూజిలాండ్ శాస్త్రవేత్తల గుర్తింపు**



సముద్రగర్భంలో అత్యంత రహస్యంగా సంచరించే ఓ అరుదైన షార్క్ చేపను గుర్తించినట్లు న్యూజిలాండ్ శాస్త్రవేత్తలు మంగళవారం ప్రకటించారు. పసిఫిక్ సముద్రంలో మైలుకు పైగా లోతులో ఇది సంచరిస్తున్నట్లు పేర్కొన్నారు. పొట్టిముక్కుతో ఉండే దీనిని స్పూక్ ఫిష్ జాతికి చెందినదిగా చెబుతున్నారు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జలాల్లో ఇది జీవిస్తున్నట్లు విల్లింగ్టన్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వాటర్ అండ్ అట్మోస్పియరిక్ రీసెర్చ్' వెల్లడించింది. న్యూజిలాండ్ దక్షిణాన ఉన్న ఒక ద్వీపం సమీపంలోని 'ది చాతమ్ రైజ్ అనే ప్రాంతంలో ఇవి ఉన్నాయని పేర్కొంది. ఈ ప్రదేశం దాదాపు 1,000 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది.

ఈ కొత్త చేప జాతికి 'హరియోటా అవియా' అనే పేరు పెట్టినట్లు శాస్త్రవేత్త బ్రిట్ ఫినూసీ వెల్లడించారు. సముద్రం అడుగున జీవించే ఒక రకమైన షార్క్ జాతి చేపలను సాధారణంగా చిమేరా అంటారు. వీటి ఎముకలు మొత్తం మృదులాస్థితో తయారై ఉండటం విశేషం. వీటికి నల్లటి కళ్లు ఉండటంతో ఘోస్ట్ ఫిష్ అని కూడా అంటారు. వీటి ముక్కు వంటి నోటితో సముద్రంలో దాదాపు 2,600 మీటర్ల లోతున ఆహారం వెతుక్కొంటాయి.

## ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు భారత్ మద్దతు

**జెలెన్స్కీతో భేటీలో మోదీ పునరుద్ఘాటన**



భారత ప్రధాని అమెరికా పర్యటనలో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ద్వైపాక్షిక భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు భారత్ మద్దతును మోదీ పునరుద్ఘాటించారు. దాదాపు నెల రోజుల వ్యవధిలో జెలెన్స్కీ మోదీల మధ్య ఇది రెండో భేటీ కావడం గమనార్హం.

ఇక, జెలెన్స్కీతో భేటీ అయినట్లు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా తెలిపారు. గత నెలలో ఉక్రెయిన్ పర్యటన సందర్భంగా ఆ దేశంలో శాంతిస్థాపన అమలుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. శాశ్వతమైన, శాంతియుతమైన పరిష్కారాన్ని సులభతరం చేయడానికి అన్ని మార్గాల్లో భారత్ సిద్ధంగా ఉందన్నారు. 'మేము ఇరుదేశాల సంబంధాలను చురుకుగా అభివృద్ధి చేస్తున్నాం. వివిధ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడానికి కలిసి పనిచేస్తున్నాం. అంతర్జాతీయ వేదికలపై ముఖ్యంగా యూఎన్, జీ20 సదస్సులలో శాంతి సూత్రాన్ని అమలుచేయడం, రెండో శాంతి శిఖరాగ్ర సమావేశం వంటి పలు అంశాలపై చర్చించాం. అలాగే మన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు స్పష్టమైన మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు' అని జెలెన్స్కీ తెలిపారు.

గత నెలలో ఉక్రెయిన్ పర్యటన సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా రష్యా-ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఉక్రెయిన్లో శాంతిస్థాపనకు భారత్ మద్దతుగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు.

ఇదిలాఉండగా ప్రధాని మోదీ ఐరాస సదస్సు అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో పాటు ఆర్మేనియా ప్రధాని పాషిన్యాన్ తదితర నేతలతో ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. మూడు రోజుల అమెరికా పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ మంగళవారం భారత్‌కు బయలుదేరారు.

## ట్రంప్ హత్యకు కొన్ని నెలల ముందే కుట్ర!

**వెలుగులోకి నిందితుడు రాసిన లేఖ**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన ర్యాన్ వెస్లీ రౌత్ అనే నిందితుడిని అధికారులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. ఈనేపథ్యంలో ట్రంప్‌ను చంపేస్తానంటూ కొన్ని నెలల ముందే నిందితుడు రాసిన లేఖ వెలుగులోకి రావడం గమనార్హం.

యూఎస్ ప్రాసిక్యూటర్లు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు రౌత్ తనకు సంబంధించిన ఓ పెట్టెను గుర్తుతెలియని వ్యక్తి ఇంటి ముందు పడేసినట్లు తెలిపారు. ట్రంప్‌పై కాల్పుల అనంతరం గుర్తుతెలియని వ్యక్తి ఆ పెట్టెను తెరిచినట్లు వెల్లడించారు. అయితే ఇంతకాలం ఆ పెట్టె గురించి పోలీసులకు ఎందుకు తెలపలేదు అనే దానిపై స్పష్టత లేదు. ఇక, ఆ పెట్టెలో మందుగుండు సామగ్రి,ఒక మెటల్ పైపు, నిర్మాణ సామగ్రి, ఫోన్లు, కొన్ని లేఖలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.కాగా.. నిందితుడు ఇంతకు ముందే ట్రంప్‌పై దాడికి యత్నించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

'ట్రంప్ అన్నింటికీ అనర్హుడు. ప్రపంచంలోని చిన్న, పెద్ద అందరికీ తెలుసు ఆయన అధ్యక్ష పదవికి అనర్హుడని. యూఎస్ అధ్యక్షులు దేశంపై నైతిక విలువలు కలిగి ఉండాలి. దయ, శ్రద్ధ, నిస్వార్థంగా ఉండాలి. ఎల్లప్పుడూ మానవత్వం వైపే నిలబడాలి. వీటన్నింటిలో ట్రంప్ విఫలమయ్యారు. నా శాయశక్తులా ప్రయత్నించి అన్ని వివరాలు సేకరించాను. పనిని పూర్తి చేయడం మీ ఇష్టం, ఎవరైతే పనిని పూర్తి చేయగలరో వారికి 150,000 డాలర్లు ఇస్తాను' అని ది వరల్డ్ అనే లేఖలో రాసి ఉన్నట్లు పేర్కొన్నారు.

ఇదిలాఉండగా.. నిందితుడు ఘటనకు నెల రోజుల ముందు ఫ్లోరిడాలో పర్యటించినట్లు అధికారులు తెలిపారు. '2016లో నేను ట్రంప్‌నకు ఓటు వేశాను. అధ్యక్షుడిగా ట్రంప్ నన్ను నిరాశకు గురిచేశారు' అని నిందితుడు తన సామాజిక మాధ్యమంలోని ఓ పోస్ట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. అదేవిధంగా నిందితుడు చట్టవిరుద్ధంగా తుపాకీ కలిగి ఉన్నట్లు భావిస్తున్నారు.

ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా హత్యాయత్నం జరిగింది. ఆయనకు 300 నుంచి 500 గజాల దూరంలో ఉన్న ఫెన్సింగ్ వద్దకు రౌత్ తుపాకీతో రావడాన్ని గుర్తించిన భద్రతా

## భారత్-చైనా దేశాలు మాకు విలువైన మిత్రులే

**తటస్థ వైఖరికే ప్రాధాన్యం - శ్రీలంక నూతన అధ్యక్షుడు దిసనాయకే స్పష్టీకరణ**



కొలంబో: భారత్-చైనాల మధ్య తాము నలిగిపోదల్చుకోలేదని, ఆ రెండు దేశాలు మాకు విలువైన మిత్రులేనని శ్రీలంక నూతన అధ్యక్షుడు దిసనాయకే స్పష్టం చేశారు. అసలు ఏ రెండు దేశాల మధ్య తాము ఒత్తిడికి గురికావాలని కోరుకోవడం లేదని తేల్చిచెప్పారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విదేశాంగ విధానంపై తన వైఖరిని స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయ శత్రుత్వాల మధ్య చిక్కుకొనే పరిస్థితులకు కొలంబో వీలైనంత దూరంగా ఉంటుందని తేల్చిచెప్పారు. తాము ఓ వర్గం పక్షం వహించమన్నారు. భారత్-చైనాతో సంబంధాలను ఎన్పీపీ (నేషనల్ పీపుల్స్ పవర్) ప్రభుత్వం బ్యాలెన్స్ చేసుకొంటూ వెళ్లాలని నిర్ణయించింది.

భౌగోళిక రాజకీయ యుద్ధంలో మేము పోటీదారులం కాదు. భవిష్యత్తులో వాటిల్లో భాగస్వామి కాబోము. వీటిల్లో శాండ్విచ్ వలే నలిగిపోవాలనుకోవడం లేదు. ముఖ్యంగా భారత్-చైనా మధ్య ఇబ్బంది పడాలనుకోవడంలేదు. ఇరు దేశాలు మాకు విలువైన మిత్రులే. ఎన్పీపీ ప్రభుత్వ హయాంలో మా స్నేహం మరింత బలపడుతుందని భావిస్తు న్నాను. అదే సమయంలో ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నాం" అని తన విదేశాంగ విధానంపై దిసనాయకే కీలక విషయాలు వెల్లడించారు.

ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ శ్రీలంక సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ వైఖరి చాలా కీలకమని దిసనాయకే అభిప్రాయపడ్డారు. ప్రపంచ శక్తుల ఆధిపత్య పోరుకు శ్రీలంక దూరమన్నారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు ప్రయోజనకరంగా ఉండేలా దౌత్య, భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై తాము దృష్టి పెడతామని పేర్కొన్నారు.

ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన దిసనాయకే సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జయంత జయసూరియా దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణం చేయించారు. అధ్యక్ష సచివాలయం ఇందుకు వేదికైంది. అనంతరం దిసనాయకే జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రజాతీర్పును గౌరవిస్తూ అధికార మార్పిడి శాంతియుతంగా సాగేందుకు సహకరించిన తాజా మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కృతజ్ఞతలు తెలిపారు.